
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 16, మే 2025 16 పేజీలు





ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు..
స్వామి వారికి ప్రత్యేక పూజలు
ఆక్టోపస్ పోలీస్ సెక్యూరిటీతో భారీ బందోబస్తు

# స్వామివారి సన్నిధిలో.. సుందరీమణులు



**యాదగిరిగుట్ట మే 15 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ప్రపంచ సుందరిమణులు మిస్ వరల్డ్-2025 పోటీదారులు గురువారం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి చేరుకొని సందడి చేశారు సుందరీమణులు ముందుగా కొండపైన అఖండ దీపం వద్దకు చేరుకొని అఖండ దీపం వెలిగించారు అనంతరం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం

డోలు వాయించిన సుందరీమణులు
నేత మగ్గాలను పరిశీలించిన విదేశీ భామలు
పోచంపల్లిలో పర్యటించిన 25 మంది విదేశీ సుందరీమణులు
సాంప్రదాయ నృత్యాలతో అపూర్వ స్వాగతం
అఖండ దీపారాధనలో పాల్గొన్న సుందరీమణులు
నుదిట తిలకం దిద్దిన సుందరీమణులు

# అందాల భామలు.. ఫిదా..

పోచంపల్లిలో మేహందీ పెట్టించుకున్న విదేశీ ముద్దుగుమ్మలు

**ప్రభాతవార్త -భువనగిరి**
పోచంపల్లి ఇక్కత్ చేనేత చీరెల ఖ్యాతిని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పేలా అందాల భామల పర్యటన కొనసాగింది. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని టూరిజం పార్కును ఒక బృందం, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి దివ్య క్షేత్రంను మరో బృందం అందాల భామలు కోలాట నృత్య ప్రదర్శనల నడుమ కొనసాగాయి. ఎంతో విశిష్టత, భక్తి పారవశ్యత కలిగిన శ్రీ యాదగిరి లక్ష్మీనర్సింహాస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన సుందరీమణులకు ప్రభుత్వ విప్







2 లో..


# అవినీతి అధికారులపై.. ఏసీబీ పంజా

మారని తీరుతో మారుతున్న తలరాతలు
లంచం మత్తులో చిద్రమవుతున్న కుటుంబాలు
పెరుగుతున్న ఫిర్యాదులు, ఆగని దాడులు
కేసులు పెరిగినా ఆగని అవినీతి

## నీడలా వెంటాడుతున్న ఏసీబీ

**హుజూర్నగర్ (గరిడేపల్లి), ప్రభాతవార్త :** లంచం మత్తులో కొంతమంది అధికారులు తమ కుటుంబాలను చిద్రం చేసుకుంటున్నారు. కొంతమంది అధికారులకు లంచం అనే పెనుభూతం ఆవహించి దాని మాయలో పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. డబ్బు మీద పెరిగిన వ్యామోహం. సమాజంలో ఆర్థిక స్థాయిని

2 లో..





2వ పేజీలో..

# సింధూర్ విజయంపై.. తిరంగ యాత్ర

## రేపటి నుంచి యాత్ర ప్రారంభానికి బిజెపి నిర్ణయం

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)** భారతీయులు శాంతిని కోరుకుంటారు. మానవత్వానికి మారుపేరు భారతీయులు. కష్టాల్లో, ఇబ్బందుల్లో ఉన్న వారిని చూసి చెల్లించిపోయే మంచి హృదయం, మానవత్వం కలిగిన వారు భారతీయులు. ఓపికకు, సహనానికి మారుపేరు. దేశానికి స్వాతంత్రాన్ని కూడా అహింసా మార్గంలో భారతీయులు సాధించుకున్న సంగతి తెలిసిందే. ఎప్పుడు కూడా హింసను ప్రేరేపించకుండా అహింసా మార్గంలో మానవతా దృక్పథంలో శాంతి పదంలో పయనిస్తారు భారతీయులు. శాంతి మయ మానవత్వం పై దాడి చేస్తే ఊరుకోరు. అవసరమైతే కథన రంగంలోకి దూకుతారు. యుద్ధానికి సైతం సిద్ధమవుతారు.

ఈనెల 18 నుంచి 20 వరకు జిల్లా కేంద్రాల్లో యాత్ర
ఈనెల 21 నుంచి 23 వరకు మున్సిపాలిటీల్లో ర్యాలీలు
తిరంగా యాత్రకు సిద్ధమవుతున్న బిజెపి శ్రేణులు
ఆపరేషన్ సింధూర విజయాలను ప్రజలకు వివరించేందుకు సమాయత్తం

## అవినీతి అధికారులపై.. ఏసీబీ పంజా

(మొదటి పేజీ తరువాయి..)

పెంచుకునే క్రమంలో కొంతమంది అధికారులు లంచావతారులుగా మారుతున్నారు. రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రమైన సూర్యాపేటలో పోలీస్ శాఖకు సంబంధించిన డీఎస్పీ, సిఐ స్థాయికి చెందిన ఇద్దరు అధికారులు అవినీతి నిరోధక శాఖ అధికారులకు దొరకటం సంచలనం సృష్టించింది. ఈ సంఘటనతో సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ ఉలిక్కిపడింది. ఒక శాఖలో డిఎస్పి స్థాయిలో పనిచేస్తున్న అధికారి అవినీతికి పాల్పడుతూ మరొక శాఖ లో పనిచేస్తున్న డీఎస్పీ స్థాయి అధికారికి పట్టుబడటం విశేషం.... జిల్లాలో ఏ శాఖలో పనిచేసే అధికారైన...... ఏ స్థాయి అధికారైన.... లంచం అడుగుతున్నట్లు ఫిర్యాదు అందుతే చాలు..... ఏసీబీ అధికారులు మాత్రం "తగ్గేదేలే" అంటూ దాడులు చేసి అవినీతి అధికారులకు చుక్కలు చూపిస్తున్నారు..... ఈ ఏడాది ఇప్పటివరకు ఏసీబీ అధికారులు జిల్లాలో 7 కేసులు నమోదు చేశారు.... ఈ కేసులలో 7 గురు అధికారులు, కొంతమంది సంబంధిత శాఖల సిబ్బంది జైలు పాలు కావలసి వచ్చింది... అయినా జిల్లాలో కొన్ని శాఖల్లోని కొంతమంది అధికారులు తీరు మార్చుకోకపోవడంతో వారి తలరాతలు మారి చెరసాల పాలవుతున్నారు..... కొంతమంది అధికారులు తమ స్థాయిలను మరిచి అవలంబిస్తున్న తీరు తో ఇలాంటి సంఘటనలు సమాజం చూడాల్సి వస్తుంది.. ప్రస్తుత సమాజానికి, భవిష్యత్తు తరాలకు మంచి మెసేజ్ ఇవ్వాల్సిన అధికారులలో కొంతమంది సమాజం, మెసేజ్ లు మాట దేవుడెరుగు తమ కుటుంబాలను చేతులారా చిన్నాభిన్నం చేసుకునే పరిస్థితిని కొని తెచ్చుకుంటున్నారు. గత నెలలో పోలీస్ శాఖలో చింతలపాలెం ఎస్సై లంచం తీసుకుంటుండగా పట్టుబడగా, ఇప్పుడు తాజాగా సూర్యాపేటలో డిఎస్పి తో పాటు సిఐ లాంటి అధికారులు లంచం విషయంలో పట్టుబడటం జిల్లా పోలీస్ శాఖలో మాయని మచ్చగా నిలిచింది. కొంతమంది అధికారుల తీరు శాఖలో నిజాయితీగా పని చేస్తున్న అధికారులకు ఇటువంటి సంఘటనలు తలనొప్పిగా మారుతున్నాయి అనడంలో సందేహం లేదు. మారుతున్న సమాజంలో ప్రజల్లో పెరుగుతున్న చైతన్యం లంచావతారులకు సవాల్ విసురుతుంది. జనంలో పెరిగిన చైతన్యంతోనే ఇటీవల అవినీతి అధికారులపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఫిర్యాదులు పెరగటంతో ఏసీబీ అధికారులు దాడులు కూడా పెంచుతున్నారు. ఈ క్రమంలో ఏసీబీ అధికారులు ఎంతో చాకచక్యంగా, పకడ్బందీగా వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడుతున్న అధికారులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం కేసులు నమోదు చేయటం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. ఏసీబీ అధికారులు బాధ్యతలు చేస్తున్న ఫిర్యాదులతో లంచం అడిగిన అధికారులను పట్టుకోవడంలో వరుసగా ఇటీవల మంచి ఫలితాలు సాధిస్తున్న అవినీతి నిరోధక శాఖ ప్రజల్లో, బాధితులలో మరింత నమ్మకాన్ని పెంచుకుంటుంది. ఒక పోలీసు శాఖలోనే కాకుండా మిగిలిన అనేక ప్రభుత్వ శాఖల్లో కూడా లంచం లేనిదే అధికారులు పనిచేయడం లేదనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అధికారుల వద్దకు ఏదో ఒక సమస్యపై వస్తున్న బాధితులను సంబంధిత అధికారులు లంచం రూపంలో పట్టు విడుపులు లేకుండా వేధిస్తుండడంతో.... విసుగు చెందుతున్న బాధితులు తట్టుకోలేని పరిస్థితిల్లో అడిగినంత లంచం ఇవ్వలేక...... తమ సమస్యను ఎలా పరిష్కరించుకోవాలో తెలియక కొట్టుమిట్టాడుతూ...... ఏసీబీ అధికారులకు పట్టిస్తే లంచం అడిగిన అధికారుల జీవితాలు, వారి కుటుంబాలు బలయితాయని తెలిసి కూడా విధి లేని పరిస్థితుల్లో కసితో బాధితులు అవినీతి శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారంటే..... ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారుల మిన్నంటుతున్న అత్యాశకు జరుగుతున్న వరుస సంఘటనలు అద్దం పడుతున్నాయి...... సంబంధిత శాఖలలో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇంత జరుగుతున్న కొంతమంది అవినీతి అధికారులు మాత్రం ఎలాంటి చలనం కలగకపోవడం ఒకింత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. దొరికే వారి దొరికారు..... పట్టుకునే వాళ్ళు పట్టుకున్నారు.... అంతే నాలుగు రోజుల పాటు చర్చించుకుంటారు.... మర్చిపోతారు.... మళ్లీ పాత కథే ...యధా రాజా తథా ప్రజా అన్న చందంగా అధికారులు వ్యవహరిస్తుండటం అతియోశక్తి కాదేమో....! లంచాలకు పాల్పడుతున్న అధికారులపై నీడలా వెంటపడుతున్న ఏసీబీ అధికారుల చర్యలతో ఇకనైనా అధికారుల తీరు మారుతుందా అనేది మాత్రం అందరూ వేచి చూడాల్సిందే....

# సింధూర్ విజయంపై తిరంగా యాత్ర

(మొదటి పేజీ తరువాయి..)

శత్రువులను ఎలా అనగా తొక్కాలో భారతీయులకు బాగా తెలుసు. భారత సైన్యం అంటే ఏమిటో పాకిస్తాన్ కు రుచి చూపించిన సంగతి తెలిసిందే. దాయాది నడిబొడ్డున బాంబులు పేల్చడంతో దెబ్బకి చర్చలకు వచ్చిన సంగతి జరిగిన పరిణామాలు ప్రతి ఒక్కరు గమనించారు. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గామలో ఉగ్ర మూకలు పర్యాటకులపై దాడులకు పాల్పడి 26 మందిని హతమార్చిన సంగతి తెలిసిందే. పక్షం రోజులు సమయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికతో దాయాది దేశానికి భారత్ అంటే ఏమిటో చూపించాలని ఉద్దేశంతో ఆపరేషన్ సింధూర్ కు మే 7న శ్రీకారం చుట్టింది. దాయాది దేశమైన పాకిస్తాన్ పై భారత సైన్యం దాడులకు దిగి సత్తా చాటింది. పాకిస్తాన్ దుశ్చర్యలన్నింటికీ భారత సైన్యం బదులిచ్చింది. ఉగ్రవాదులు మహిళల సింధూరం తుడిచివేసినందున ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదుల స్థావరాలను భారత సైన్యం కూకటివేళ్లతో పెకలించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా భారతీయులు సైనికుల సాహసానికి జేజేలు పలికారు.

ఒక్కసారిగా ప్రపంచ దేశాలు మేలుకొని భారత వైపు చూశాయి. జరుగుతున్న పరిణామాలను గమనించాయి. పలు దేశాలు భారత్ చర్యలను అభినందించాయి. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్లోని ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేశాయి. ఎక్కడ కూడా పౌరులపై దాడులకు పాల్పడకుండా కేవలం ఉగ్రవాదుల సంస్థలనే లక్ష్యంగా ఎంచుకొని భారత సైన్యం దాడులు చేసి సత్తా చాటింది. కలలో కూడా ఊహించని నష్టాన్ని పాకిస్తాన్ చవిచూసింది. పాక్ భారత సరిహద్దులపై దాడులకు ప్రయత్నిస్తే భారతదేశము సైన్యం ఏకంగా దాయాది గుండెలనే చీల్చి చెండాడి చూపించింది. భారత గగన తలం లోకి పాకిస్తాన్ పంపిన డ్రోన్లను భారత సైన్యం ఎక్కడికక్కడ తిప్పి కొట్టింది. ఎస్ 400 తో డ్రోన్లను తిప్పి కొట్టి పాకిస్తాన్ కు కునుకు లేకుండా చేసింది భారత సైన్యం. కాశ్మీర్ మంచు కొండల నుంచి రాజస్థాన్ ఎడారుల దాకా పాకిస్తాన్ చేసిన దాడులన్నిటిని తిప్పి కొట్టి దాయాది ఆయువుపట్లను తూట్లు చేశారు భారత సైన్యం. గొప్పగా చెప్పుకునే వైమానిక స్థావరాలన్నిటిని నేలమట్టం చేసేసరికి పాకిస్తాన్ కాళ్లభేరానికి వచ్చింది. భారతతో యుద్ధానికి దిగిన ప్రతిసారి పాకిస్తాన్ ను మట్టి కరిపించారు భారత సైన్యం.

అనుమాత్రం కూడా బెదరకుండా ఐక్యతతో సమస్యలను అధిగమించారు. సింధూర్ దేశ భావనకు ప్రతిరూపంగా నిలిచింది. కాల్పుల విరమణకు చర్చల ద్వారా పరిష్కరించుకున్నప్పటికీ పాక్ సైన్యం జమ్ము కాశ్మీర్ సరిహద్దులో సాధారణ పౌరులపై దాడులకు పాల్పడి వక్రబుద్ధిని చాటుకుంది. భారత సైన్యం సదరు దాడులను తిప్పికొట్టింది. తప్పని పరిస్థితుల్లో పాక్ దాడులను నిలిపివేయక తప్పలేదు. ఈ నేపథ్యంలో ఆపరేషన్ సింధూర్ పేరున సాధించిన విజయోత్సవాన్ని ప్రజలకు తెలియజేసేందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. అపూర్వమైన విజయాన్ని సమగ్రంగా రాష్ట్రంలోని ప్రజలందరికి తెలియపరచందు గాను బిజెపి ఈనెల 17 నుంచి 23వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తిరంగా యాత్ర నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ యాత్రను తెలంగాణ సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ అనే సంస్థ సమన్వయం చేయనుంది. హైదరాబాదులో ఈనెల 14న నిర్వహించిన తిరంగా యాత్ర సన్నాహక సమావేశంలో యాత్రను మూడు విధాలుగా నిర్వహించాలని బిజెపి నిర్ణయించింది. ఈనెల 17న యాత్ర సాయంత్రం 5 గంటలకు హైదరాబాదులోని ట్యాంక్బండ్ వద్ద బిజెపి నేతలు ప్రారంభిస్తారు. ఈ యాత్రలో రాష్ట్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో పాటు బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కేంద్రాలలో తిరంగా యాత్ర నిర్వహిస్తారు. ఈనెల 21 నుంచి 23 వరకు అన్ని మున్సిపాలిటీల కేంద్రాలలో ర్యాలీలు చేపడుతారు.

ఆపరేషన్ సింధూర్ పేరున సాధించిన విజయాలను ఈ యాత్రల ద్వారా ప్రజలకు తెలియపరుస్తారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రాల్లో ఈనెల 18 నుంచి 20 వరకు తిరంగా యాత్రలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సన్నాహాలు చేస్తున్నారు.

పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొనాలని కోరుతున్నారు. యాత్రల ద్వారా భారత సైన్యం చేసిన త్యాగాలను ప్రజలకు వివరిస్తారు. అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఈనెల 21 నుంచి 23 వరకు ఆయా మున్సిపాలిటీలలో తిరంగా ర్యాలీలు నిర్వహిస్తారు. ఈ మేరకు బిజెపి పార్టీ శ్రేణులు కార్యాచరణ రూపొందించుకొని విజయవంతానికి ముందుకు సాగుతున్నారు. ప్రధానంగా జిల్లా, మున్సిపాలిటీల పరిధిలోనే ఈ యాత్రలు కొనసాగించాలని పార్టీ నిర్ణయించింది.

తద్వారా సాధించిన విజయాలను గ్రామీణ ప్రజలకు కూడా తెలియపరచనున్నారు. పాక్ దుశ్చర్యలను ఈ యాత్రల ద్వారా ప్రజలకు తెలియజేస్తారు. అంతేకాకుండా అపూర్వమైన ఆపరేషన్ సింధూర్ విజయాలను ప్రజలకు వివరిస్తారు.

## అందాల భామలు ఫిదా..

(మొదటి పేజీ తరువాయి..)

బీర్ల అయిలయ్య సతీమణితో పాటు జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ జి.వీరారెడ్డి, ఇతర ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. యాదగిరిగుట్టలో ఏర్పాట్లను తిలకించిన అందాల భామలు ఫిదా అయ్యారు. చల్లని సాయంత్రం వేళ యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం విద్యుత్ దీపాల అలంకరణతో దేదీప్యమానంగా విరాజిల్లాయి. భూదాన్‌పోచం పల్లిలో చేనేత ఇక్కత్ వస్త్రాలతో సుందరీమనులు సందడీ చేశారు. కిన్నెర జమ్మిడి వాయించి ముద్దుగుమ్మలు నృత్య ప్రదర్శన చేశారు. హాంపీ థియేటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఏర్పాట్లు ఆకర్శినీయంగా నిలిచాయి. టూరిజం పార్కులో ఏర్పాటు చేసిన చేనేత స్టాల్ ప్రత్యేక ఆకర్శినీయంగా నిలిచింది. స్టాల్స్‌లో పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు, సిరిసిల్ల గొల్లభామ, నారాయణపేట వస్త్రాలను తిలకించారు. చేనేత మర మగ్గాలు, మగ్గాలపై నేస్తున్న ఇక్కత్ చీరెల తయారీలను పరిశీలించి తాము సైతం చీరెలు నేస్తామంటూ మాగ్గాలపై కూర్చుని కాసేపు చీరె నేసిన సుందరీమనులు ఫిదా అయ్యారు. అందాల భామలకు జిల్లా కలెక్టర్ ఎం.హన్మంతరావు, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో పాటు టూరిజం శాఖ అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం అపూర్వ స్వాగతం పలికి సుందరీమణుల పర్యటన విజయవంతం అయ్యేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు ఉన్నతాధికారులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.

### పోచపల్లిలో పర్యటన సాగింది ఇలా..

సాయంత్రం 5.32 నిమిషాలకు టూరిజం పార్కులోకి వచ్చారు. స్థానిక మహిళలతో తిలకం దిద్ది స్వాగతం పలికారు.

5.40 నిమిషాలకు కోలాటాల నడుమ అందమైన భామలను పార్కులోకి ఆహ్వానించిన జిల్లా కలెక్టర్ హన్మంతరావు.

5.42 నిమిషాలకు టూరిజం హాల్ ముందు గ్రూప్ ఫోటోలతో సందడీ

5.55 నిమిషాలకు చేనేత వస్త్రాల తయారీ విధానాన్ని వీక్షించారు.

5.59 నిమిషాలకు వాయిద్య కళాకారులతో నృత్యాలు

6.10 నిమిషాలకు అందాల భామలకు స్థనికులచే మెహెంది వేయడం.

6.12 నిమిషాలకు మగ్గంపై చీరె తయారీ విధానాన్ని వీక్షించిన అందాల భామలు.

6.21 నిమిషాలకు టూరిజం పార్కులోని గదుల్లో ఏర్పాటు చేసిన చేనేత ఇక్కత్ వస్త్రాల ప్రదర్శనను వీక్షించారు.

6.40 నిమిషాలకు స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన ఇక్కత్ వస్త్రాలు, సిరిసిల్ల గొల్లభామ, నారాయణపేట వస్త్రాలను తిలకించారు.

## ప్రత్యేక ఉపాధ్యాయులుగా సమాజంలో మీ బాధ్యత ఎంతో ఉన్నతమైనది

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్,**

పాల్వంచ టౌన్, మే 15 – ప్రభాతవార్త:



ప్రత్యేక అవసరాలు గల పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్ది వారికి కూడా సాధారణ పిల్లల వలె భవిష్యత్తు మీద నమ్మకాన్ని కలిగించడంలో ప్రత్యేక ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పాల్వంచలోని కేజీబీవీ పాఠశాలలో జరుగుతున్న ప్రత్యేక ఉపాధ్యాయుల 5 రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం శిబిరాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని భవిత కేంద్రాలకు కావలసిన మౌళిక వసతులను సమకూర్చుడానికి తన వంతుగా తప్పక కృషి చేస్తానని, జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారికి కావలసిన ఉపకరణాలను అందించడం, అలాగే వారికి అనుకూలమైన విద్యను అందించడం తదితర కార్యక్రమాలను ప్రత్యేక ఉపాధ్యాయులు అత్యంత అంకితభావంతో చేపట్టాలని సూచించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాల్వంచలో జరుగుతున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమం శిబిరాన్ని సందర్శించి, సాంఘిక శాస్త్రం సమాజం బాగుపడటానికి ఎంతో కీలకమని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కేవలం ఉపాధ్యాయులు గానే కాక సాంఘిక కార్యకర్తలుగా వ్యవహరించి బాలలను ఉత్తమ పౌరులుగా సమాజానికి అందించవలసిన బాధ్యత ఉంటుందని దిశానిర్దేశం చేశారు. ఇదే కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బూడిదగడ్డను కూడా సందర్శించి అక్కడ గణిత ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణా శిబిరంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్. కె. సైదులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధురవాణి, మంగమ్మ, తులసి లతోపాటు వివిధ సబ్జెక్టుల డిఆర్పిలు కూడా పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

### ఇరువురిని అరెస్టు చేసిన పోలీసులు

### వివరాలు వెల్లడించిన డిఎస్పీ

*గట్టుప్పల్,15మే,ప్రభాతవార్త:*

ఇటీవల మృతి చెందిన గట్టుప్పల్ మండలం, వెల్మకన్నె గ్రామానికి చెందిన వల్లపు మల్లేష్ (37) హత్యా ఉదంతాన్ని పోలీసులు ఛేదించారు. వివరాల్లోకెళ్తే... వెల్మకన్నె గ్రామానికి చెందిన వల్లపు మల్లేష్ అనే వ్యక్తిని అతని భార్య ప్రియుడితో కలిసి అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడనే నెపంతో హత్య చేశారు. దీనికి సంబందించిన వివరాలను డిఎస్పీ శివరాంరెడ్డి పోలీస్ స్టేషన్‌లో గరువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. వల్లపు మల్లేష్ ఈ నెల 11వ తేదీన మృతి చెందగా, మృతుని తల్లి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈక్రమంలో పోలీసులు



మృతుని భార్య వల్లపు హేమలతను విచారించగా, అసలు విషయం వెలుగులోకి వచ్చింది. గట్టుప్పల్ మండలం, వెల్మకన్నె గ్రామానికి చెందిన వల్లపు హేమలత(33)ఆదే గ్రామానికి చెందిన రేవల్లి నవీన్(30) అనే వ్యక్తితో కొంతకాలంగా అక్రమ సంబంధం పెట్టకోవడంతో హేమలత భర్త మల్లేష్ ప్రశ్నించడంతో అతడిని అడ్డు తొలగించు కోవాలనే ఉద్దేశంతో, నవీన్ ఈ నెల 10వ తేదీన మృతిడి ఇంట్లో టైల్స్ పని చేయడానికి వచ్చి, ఇరువురు మద్యం సేవించారు. మల్లేష్‌కు స్పృహలేని స్థితిలో అదేరోజు రాత్రి మంచంపై నిద్రిస్తున్న మల్లేష్‌ను మృతుడి భార్య హేమలతతో కలిసి నవీన్ టవల్‌తో శ్వాస ఆడకుండా చేసి హత్య చేశారు. హత్య చేయడానికి ఉపయోగించిన ఆధారాలను లేకుండా చేయాలని చూశారు. కాగా మృతుడి తల్లి వెంకటమ్మ తన కుమారుడి మృతి అనుమానాస్పదంగా ఉన్నదని పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతుడి భార్య హేమలతను విచారించగా, అక్రమసంబంధ హత్యా ఉధంతం వెలుగు చూసింది. దీంతో హేమలతతోపాటు ప్రధాన నిందితుడు రేవల్లి నవీన్‌ను అదుపులోకి తీసుకొని, రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు. ఈ కేసును వేగంగా దర్యాప్తు చేపట్టి ఛేదించిన చండూరు సిఐ ఆదిరెడ్డి, గట్టుప్పల్ ఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఏఎస్ఐ ఆర్. అంజయ్య, సిబ్బంది వి. రమేష్, ె, సుదర్శన్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## రైతు వేదికలో సామాగ్రి చోరీ

*నేరేడుచర్ల మే 15 ప్రభాతవార్త*



జానల్ దిన్నె రైతు వేధికలో గుర్తు తెలియని దొంగలు సామాగ్రిని దోచుకెళ్లినట్లు మండల వ్యవసాయాధికారి జావిద్ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గత రెండు రోజుల క్రితం రైతు వేదికను సందర్శించినప్పుడు దానిలో పెద్ద టేబుల్, అల్మార్ ఉందని తెలిపారు. గురువారం ఉదయం కొందరు రైతులు ఇచ్చిన సమాచారం వేరకు వెళ్లి పరిశీలించగా తలుపులు ధ్వంసం చేసి సామాగ్రి ఎత్తుకెళ్లినట్లు వ్యవసాయ అధికారితెలిపారు. గతంలో కూడా రైతు వేధిక తులుపులు పగులగొట్టి దానిలోని ఫ్యాన్స్, మోటర్, ట్యూబ్ లైట్స్, చైర్స్. కరెంటు మీటర్ వైర్, ఫైల్స్ గుర్తు తెలియన వ్యక్తులు దొంగలించకపోయారని, స్విచ్ బోర్డులు కూడా ద్వంసం చేశారని తెలిపారు. గతంలో అనేక సార్లు మరమ్మతులు చేయించినప్పటికి ఫలితం లేదని, ఈ మేరకు ఉన్నతాధికారులకు సమాచారం అందించామని వారి సూచనల మేరకు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# గరిడేపల్లి టీడీపీ మండల అధ్యక్షుడిగా నాగయ్య ముదిరాజ్

*గరిడేపల్లి, మే 15, ప్రభాతవార్త :*

మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని టిడిపి మండల అధ్యక్షులు కీసరి నాగయ్య అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీ పరిశీలకులు అమరారపు శ్రీమన్నారాయణ గారి ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల కమిటీ టిడిపి అధ్యక్షుడిగా కీసరి నాగయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గా పోలగాని సురేష్ గౌడ్ లను నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో కీసరి నాగయ్య మాట్లాడుతూ. మండలంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. త్వరలో



జరగనున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు మండలంలోని అన్ని గ్రామాల్లో పోటీకి సమాయత్తం చేస్తున్నట్టు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో అన్ని స్థానాల్లో బలమైన కేడర్ ఉందని, తెలంగాణలో అభివృద్ధి కేవలం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జరిగిందని, ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని. ఈనాటికి గ్రామాల్లో సిసి రోడ్లు, వ్యవసాయ రోడ్లు, వాటర్ ట్యాంకుల నిర్మాణం, పాఠశాల భవనాలు, ప్రభుత్వ ఆసుపత్రి భవనాలు, బస్టాండ్, సబ్ స్టేషన్, వంటి మోలిక సదుపాయాలు కేవలం తెలుగుదేశం హయాంలో జరిగినవేనని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి మండలంలోని తెలుగుదేశం కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్‌మోటార్ల వైరు చోరీ

*హుజూర్‌నగర్ రూరల్,మే15,ప్రభాతవార్త:*



హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం గ్రామంలోని వ్యవసాయ పొలాలకు సంబంధించిన విద్యుత్‌మోటార్ల వైరును గుర్తు తెలియని దుండగులు అపహరించుకుపోయారు. వేనవికాలం కావటంతో పొలాల వద్ద ఎవరూ లేకపోవడాన్ని గమనించిన దొంగలు చోరీ చేసినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం పొలాల వద్దకు వెళ్ళిన రైతులు చోరీ జరిగినట్లు గుర్తించారు. పెద్దకాలవ ప్రక్కన్న ఉన్న మర్రిచెట్టు దగ్గరలోని సుమారు 100 బోరు మోటర్ల కు ఉన్న స్టార్టర్ బాక్స్ దగ్గర నుంచి మోటార్ వరకు ఉన్న 20 మీటర్ల కేబుల్ వైరు చోరీ చోరీ చేసినట్లు బాధితులు తెలిపారు. ఒక్కో రైతు కు 2000 నుంచి 3000 రూపాయల వరకు అన్నదాతకు నష్టం వాటిల్లినట్లు ,కొందరి స్టార్టర్ బాక్స్ లు ద్వంసం చేసినట్లు రైతులు వాపోయారు .గతంలో కూడా ఇలాంటి చోరీ ఘటనలు జరిగాయని, పోలీసులు స్పందించి దొంగలను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

## చెరువులో దూకి ఎయిమ్స్ విద్యార్థి ఆత్మహత్య

*బీబీనగర్, మే 15 ప్రభాతవార్త:*

బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ మెడికల్ కళాశాల ఎంబిబిఎస్ నాలుగో సంవత్సరం విద్యార్థి బుధవారం రాత్రి చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. సీఐ ఎం. ప్రభాకర్



రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కేరళ రాష్ట్రం త్రిసూర్ కు చెందిన అభిజిత్ (25) బీబీనగర్ ఎయిమ్స్ లో ఎంబిబిఎస్ నాలుగవ సంవత్సరం చదువుకుంటూ బుధవారం రాత్రి 7 గంటల ప్రాంతంలో తన వాహనంపై వెళ్లి వాహనాన్ని అక్కడే పార్క్ చేసి చెరువులో దూకి ఆత్మహత్య పాల్పడినట్లు తెలిపారు. గురువారం తెల్లవారుజామున స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతదేహాన్ని బయటకు తీసి భువనగిరి జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి పి.పి జాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు

## గుండెపోటుతో న్యాయవాది

# పొన్నం వేణుమాదవ్ మృతి

*భువనగిరి రూరల్ మే 15 ప్రభాతవార్త*

:న్యాయవాది పొన్నం వేణుమాధవ్ గుండెపోటుతో మరణించడంతో ఆయన మృతిపట్ల యాదాద్రి భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ తరపున గురువారం జిల్లా కోర్టు పరిధిలోని బార్ అసోసియేషన్ హాల్లో వేణుమాధవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కోర్టులో మోనం పాటించి సంతాపం ప్రకటించారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా న్యాయవాది వృత్తిలో ఉంటు అనేకమంది పేదలకు, వివిధ వర్గాల ప్రజలకు చట్టపరంగా న్యాయం కోసం పెద్ద ఎత్తున కృషి చేశాడని అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో అకస్మాత్తుగా కుప్పకూలి గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరం అని అన్నారు. ప్రభుత్వం న్యాయవాది మృతికి స్పందించి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాధవి లత, సివిల్ కోర్టు న్యాయమూర్తి ఉషారాణి, బారసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, సీనియర్ న్యాయవాదులు గోద వెంకటేశ్వర్లు,పాశం శ్రీదర్, బబ్బురి హరినాద్, ఎం. చంద్రశేఖర్ రెడ్డి, ఎస్. జంగారెడ్డి ,చేగూరి ఐలయ్య , సిహెచ్. సిద్ధిరాములు ,శారధ , నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 15*

నాగార్జునసాగర్ కొత్త వంచన వద్ద గుర్తుతెలియని మృతదేహం లభించినట్టు సాగర ఎస్సై సంపత్ తెలిపారు ఎస్సై నాగార్జునసాగర్ కొత్త బ్రిడ్జి సమీపంలోని ఎడమవైపున సుమారు 40 సంవత్సరాల వయసు గలిగిన యువకుని మృతదేహం గుర్తించినట్లు స్థానికులు జరిపిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు మృతదేహం కనీసం మూడు రోజుల క్రితం నీటిలో పడినట్టుగా దాని కారణంగా గుర్తుపట్టలేని విధంగా తయారైందని ఎవరైనా గుర్తించిన వారు సాగర్ పోలీస్ స్టేషన్ ని సంప్రదించాలని ఆయన కోరారు

## ఒకరోజు సమ్మెతో సాధించేది ఏమీ లేదు



*భూపాలపల్లి, మే 15, ప్రభాతవార్త*

సింగరేణి పరిశ్రమలో ఒకరో సమ్మె చేయడం వల్ల కార్మికులకు కార్మిక సంఘం నాయకులు సాధించి పెట్టేది ఏమీ లేదని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. యూనియన్ నాయకులు ఈనెల 20న జరిపే సమ్మెను దృష్టిలో ఉంచుకొని గురువారం సాయంత్రం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు అన్ని డిపార్ట్మెంట్ల అధికారులతో ఆయా గనుల ఏజెంట్లు మేనేజర్లు మరియు సంక్షేమ అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఏరియా అధికార ప్రతినిధి కే మారుతి తెలిపారు.

మీటింగ్ కి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పాల్గొని అధికారులతో కార్మికులు సమ్మె చేయకుండా చూడాలని మరియు సమ్మె చేస్తే తను ఆర్థికంగా నష్టపోతాడని కార్మికులకు వివరంగా చెప్పాలని, అలాగే సంస్థ కూడా నష్టాల్లోకి వెళుతుందని కార్మికులకు వివరించి చెప్పాలని అన్నారు. అలాగే కార్మికులు సమ్మెలోకి వెళితే మన ప్రొడక్షన్ ఎలా తీయాలి, తీసిన ప్రొడక్షన్ ఎలా డిస్పాచ్ చేయాలి ముందు చూపుతో అందరు అధికారులు ప్రొడక్షన్ కి ఆటంకం కలవకుండా తీసిన ప్రొడక్షన్ ని ఎక్కువ మొత్తంలో డిస్ప్ణ అయ్యే విధంగా చూడాలని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర , ఏరియా ఇంజనీర్ ఎం ఎర్రన్న , ఏటీఎం ఐడి జ్యోతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి, వన్ గ్రూప్ ఏజెంట్ వెంకటరమణ, సేఫ్టీ ఆఫీసర్ జివిల్ ప్రసాద్, ఏసీఎంవో డాక్టర్ పద్మజ, వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ఆయా గనుల మేనేజర్లు, ప్రాజెక్టు ఆఫీసర్లు, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# నర్సరీల్లో మొక్కల పెంపకం



**నడిగూడెం, మే 15, (ప్రభాతవార్త):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో నర్సరీల్లో మొక్కల పెంపకం కొనసాగుతుంది. గత సంవత్సరం డిసెంబర్ మాసంలో మొక్కల పెంపకాన్ని ప్రారంభించారు. జూన్ నాటికి మొక్కలను పెంచి జులైలో వన మహోత్సవంలో భాగంగా పంపిణీ చేయనున్నారు. ఈజీఎస్ సిబ్బంది నర్సరీలో మొక్కల పెంపకం పై పర్యవేక్షణ చేస్తున్నారు. మండలంలోని 15 గ్రామాలలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నారు. ఒక్కొక్క నర్సరీలో 8 వేల నుంచి 14,500 మొక్కలను పెంచుతున్నారు. గ్రామ జనాభాను బట్టి మొక్కల పెంపకం లక్ష్యాన్ని కేటాయించారు. కొన్ని గ్రామాలలో 8 వేల మొక్కలను పెంచుతుండగా మరికొన్ని గ్రామాలలో పదివేల నుంచి 14,500 మొక్కల వరకు పెంచుతున్నారు. మండల కేంద్రమైన నడిగూడెంలో అధికంగా నర్సరీలో 14,500 మొక్కలు పెంచుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈజీఎస్ సిబ్బందితోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శులు కూడా ఎప్పటికప్పుడు నర్సరీలలో మొక్కల పెంపకం పై పర్యవేక్షణ చేస్తున్నారు. రోజు మొక్కలకు నీరు పోయటము ఎండ వేడిమికి ఎండిపోకుండా ఉండేవిధంగా పై భాగాన నెట్లు ఏర్పాటు చేశారు. మొక్కల పెంపకానికి ప్రత్యేకంగా మనుషులను ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నారు. ఒక్కొక్క నర్సరీలో 40 రకాల వరకు మొక్కలను పెంచుతున్నారు. పండ్లు, పూలు, అటవీ శాఖకు సంబంధించి మొక్కలను పెంచుతున్నారు. ప్రతి సంవత్సరము వర్షాలు కురవగానే జులై, ఆగస్టు మాసాల్లో వనమోత్సవంలో భాగంగా గ్రామాల్లో మొక్కలను పంపిణీ చేస్తారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, విద్య సంస్థల్లో, రహదారులకు ఇరువైపులా, చెరువు, కాల్వ కట్టలపై కూడా మొక్కలను నాటుతారు. వీటి పెంపకంపై గ్రామపంచాయతీలో ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారిస్తారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో మొక్కల పెంపకం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

# మండలంలో ముమ్మరంగా ఉపాధి పనులు

**నడిగూడెం, మే 15, (ప్రభాతవార్త):** మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ మాసంలో పనులు మరింత వేగవంతమయ్యాయి. పశువుల పాకలు నిర్మించడంతోపాటు ఇంకుడు గుంతలు కూడా నిర్మిస్తున్నారు. ప్రతి గృహంలో ఇంకుడు గుంత నిర్మించాలని అధికారులు ఆదేశించడంతో అందుకు సంబంధించి ప్రణాళికను సిద్ధం చేసి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో ఉదయం 8 గంటలకే ఉపాధి పనులు ప్రారంభమవుతున్నాయి. ఎండ తీవ్రత కారణంగా తొందరగా పనులు పూర్తిచేసుకుని కూలీలు ఇంటి ముఖం పడుతున్నారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో పనులు వేగవంతం కావడంతో



మండల పరిషత్ అధికారులు, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. కూలీలకు పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. ఎండల కారణంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచారు. తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచుతున్నారు. కొన్ని పక్కా పనులు చేపడుతున్నారు. కంప చెట్లు తొలగించడంతోపాటు వ్యవసాయ భూముల్లో కాలువల నిర్మాణం తదితర పనులు చేస్తున్నారు. అర్హులకు జాబ్ కార్డ్స్ అందజేస్తున్నారు. పనులకు వచ్చే అర్హులందరికీ జాబ్ కార్డ్స్ ఇవ్వాలని సంబంధిత అధికారులు ఆదేశించడంతో మండల స్థాయిలో ఈజీఎస్ సిబ్బంది జాబ్ కార్డ్ అందజేసి పనులు కల్పిస్తున్నారు. వేతనాలను కూడా ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నారు. చేసిన పనికి లెక్క కట్టి అందుకు అనుగుణంగా వేతనాలను చెల్లిస్తున్నారు. వర్షాలు కురిసేంతవరకు మండలంలో పనులు మరింత వేగవంతం కానున్నాయి. పనుల సీజన్ కావడంతో అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ తగిన సూచనలు ఇస్తున్నారు.

# పట్టణంలో మౌలిక సదుపాయాలకు కృషి

## ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం

**నకిరేకల్, (ప్రభాతవార్త) మే 15**

మున్సిపాలిటీ పరిధిలోని 18, 06,15,04,12, 01 వ వార్డుల్లో రూ. 70 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సి.సి !! డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైచేర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నాఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 70 లక్షల రూపాయలతో సిసి.. డ్రైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశాం, గతంలో అస్తవ్యస్తంగా ఉన్న పట్టణానికి నేడు సుందరీకరణ చేస్తాం.,, రెండవ విడతలో నకిరేకల్ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడతాం, ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లలను మంజూరు చేస్తాం ఎమ్మెల్యే అన్నారు, మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొన్నాల రాఘవరెడ్డి లింగాల వెంకన్న, వైస్ కౌన్సిలర్ వైస్ కౌన్సిలర్ మురారిశెట్టి ప్రవల్లిక, నాయకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వార్డు కౌన్సిలర్లు తదితరులు ఈ ప్రోగ్రాం లో పాల్గొన్నారు

# గడ్డిపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో విజయోత్సవ ర్యాలీ



**గరిడేపల్లి, మే 15, (ప్రభాతవార్త) :** ఈనెల 13 14వ తేదీలలో వనపర్తి జిల్లా మోజర్ల గ్రామంలోని ఉద్యాన కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో గరిడేపల్లి మండలం గడ్డిపల్లి లోని డాక్టర్ గోపాల రెడ్డి ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభను చాటినట్లు కళాశాల సెక్రటరీ డాక్టర్ ఎం స్నేహలత విలేకరులకు తెలిపారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో ప్రథమ ద్వితీయ బహుమతులను గడ్డిపల్లి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సాధించారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా నుంచి గడ్డిపల్లి పాలిటెక్నిక్ కళాశాల కు చెందిన విద్యార్థులు క్రికెట్, వాలీబాల్, రంగోలి, ఫోక్ డాన్స్, క్విజ్, స్కిట్, డిబేట్, అథ్లెటిక్స్ అయినా లాంగ్ జంప్, షాట్ పుట్, రన్నింగ్ రేస్ లో 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పరుగులు మొదటి బహుమతిని సాధించారని తెలిపారు. ఖో ఖో, క్యారమ్, టెన్నికాయిట్, చెస్, దేశభక్తి గీతం, పోస్టర్ ప్రదర్శనలో ద్వితీయ బహుమతిని సాధించారని తెలిపారు. వివిధ క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన గడ్డిపల్లి ఉద్యాన పాలిటెక్నిక్ ఓవరల్ ఛాంపియన్ షిప్ 2025 గెలుచుకున్నట్లు వివరించారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభను చాటిన గడ్డిపల్లి డాక్టర్ గంటా గోపాల్ రెడ్డి ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులను కెవికె శాస్త్రవేత్తలు, కళాశాల సిబ్బంది అభినందించారు. విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో తాము సాధించిన బహుమతులను ప్రదర్శించారు. కార్యక్రమంలో కెవికె కోఆర్డినేటర్ సిహెచ్ నరేష్, శాస్త్రవేత్తలు డి ఆదర్శ్, ఏ కిరణ్, టి మాధురి, ఎన్ సుగంధి, కార్యాలయ సూపరిండెంట్ బి ఉపేందర్, కళాశాల సిబ్బంది సౌమ్య, హర్షిని, కృష్ణ తోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కోదాడ వార్త



# అర్హులందరికీ రుణాలు ఇవ్వాలి

**నడిగూడెం, మే 15, (ప్రభాతవార్త):** రాజీవ్ యువ వికాస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ సబ్సిడీపై రుణాలు ఇవ్వాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. రాజకీయాలకు తావివ్వకుండా పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులకు అందించాలన్నారు. నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను పొందాలంటే సబ్సిడీపై రుణాలు ఇవ్వాలన్నారు. గురువారంతో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి సంబంధిత బ్యాంకులకు పంపాలని కలెక్టర్ ఆదేశించినందున అధికారులు ప్రక్రియను పూర్తిగా విచించాలన్నారు. ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక ఉపాధి పై ఆధారపడినందున దరఖాస్తులను సమగ్ర విచారణ జరిపి రుణాలు మంజూరు చేసేలా చూడాలని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై విచారణ నిర్వహించాలి



**మునగాల మే15 ప్రభాతవార్త**

మునగాల మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికార యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టించి ఎలాంటి గ్రామసభ నిర్వహించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి, అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేశారని మునగాల పిఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలపై నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించి తహసిల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మునగాల గ్రామంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడిచి అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని ,గ్రామసభ లేకుండా పూర్తిస్థాయి సర్వే నిర్వహించకుండా ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల లిస్టును తక్షణమే రద్దుచేసి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్పి రామయ్య, నాగబాబు, వసంత కుమార్, చీకటి శీను, వేట శివాజీ, గడ్డం లింగయ్య, నల్లపాటి నాగరాజు, సైదా, రాజేష్, లక్ష్మయ్య ,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# కలకోవ,జగన్నాథపురం,గ్రామాలకు ఆర్టీసీ బస్సుసౌకర్యం కల్పించాలి

**మునగాల మే 15 ప్రభాతవార్త**


మండలపరిధిలోని కలకోవ, జగన్నాధపురం గ్రామాలకు బస్సు సౌకర్యంకల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు గ్రామాలను కలుపుతూ బస్సు సౌకర్యం కల్పించాలని జగన్నాధపురం, కలకోవ గ్రామాల రైతులు, వృద్ధులు, వికలాంగులు, విద్యార్థినీ విద్యార్థులు, వ్యాపారస్తులు, చాలాతీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జూన్ నెలలో కాలేజీలు, స్కూల్స్ ఉన్నందున, తక్షణమేస్పందించి.

గతంలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి,కి విన్నవించడం జరిగిందని, ఈరెండు గ్రామాలకు కలుపుతూ, బస్సు సౌకర్యం కల్పించాలని, కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్ స్పందించి, తక్షణమే గ్రామాలకు ఆర్టీసీ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.

# వికలాంగురాలిని అవమానించిన కండక్టర్ పై చర్య తీసుకోవాలి

*భువనగిరి రూరల్ మే 15 ప్రభాతవార్త*

:వికలాంగుల హక్కుల చట్టం 2016 కు భంగం కలిగిస్తూ వికరా వికలాంగులు అవమానించిన ఆర్టీసీ బస్ కండక్టర్ పై చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ధరణికోట నర్సింహడిమాండ్ చేశారు. గురువారం జి. రేణుక అనే వికలాంగురాలు, తన చంటి పిల్లాడితో భువనగిరి నుండి ఉప్పల్ వెళ్ళడానికి జనగాం డిపో కు చెందిన ఆర్టీసీ బస్ నెంబర్ గిళీ ది 7 6864 ఎక్స్ ప్రెస్ బస్ ను భువనగిరి లో ఎక్కి ఉప్పల్ వెళుతూ ,బస్ లో వికలాంగులకు కేటాయించిన సీట్లలో కూర్చోవడానికి ప్రయత్నం చేయగా సెట్లో కూర్చున్న ప్రయాణికులు సహకరించకపోవడంతో కండక్టర్ తో చెప్పి వికలాంగులకు కేటాయించిన సీట్లలో కూర్చోవడానికి ప్రయత్నం చేసింది. కానీ కండక్టర్ ఆమె ను అసభ్య పదజాలంతో దూషించి , సీటు ఉన్న బస్ లో రావాలని, వికలాంగులకు కేటాయించిన సీట్లలో ఎవరైనా కూర్చోవచ్చు అని, బస్ లో రాసినంత మాత్రాన అది అమలు జరగదని, వెటకారంగా మాట్లాడుతూ రేణుక ఆత్మాభిమానం దెబ్బతినేలా అవమానించడంతో సదరు కండక్టర్ పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ సంఘటన స్థలానికి చేరుకొని జనగాం జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్, వరంగల్ రీజినల్ మేనేజర్ లు వెంటనే స్పందించి, కండక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,లేనిచో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.



# భువనగిరి వార్త

## చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యాన్ని సాధించాలి

*రామన్నపేట, మే15 ప్రభాతవార్త*



విద్యార్థినీ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ నైపుణ్యాన్ని సాధించాలని మండల విద్యాధికారి గవ్వ జ్యోతి సూచించారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో వేసవి శిక్షణ శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరంలో ఔడోర్, ఇండోర్ క్రీడలతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, కరాటే లాంటి తదితర విభాగాల్లో నిపుణులతో శిక్షణ ఇవ్వనున్నట్లు, ఈనెల 15 నుండి 31 వరకు ఈ శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నట్లు జ్యోతి తెలిపారు. ఈ క్రీడా శిబిరంలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించనున్నట్లు ఆసక్తి కలిగిన విద్యార్థినీ విద్యార్థులు ఈ క్రీడా శిక్షణ శిబిరాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు చారి, మజీద్, కరాటే సీనియర్ కోచ్ చెన్నకేశవర్, ఇన్స్ట్రక్టర్ తెల్లా ప్రసాద్ పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు సిద్ధం కండి

*ఆత్మకూరు(ఎం) మే 15 ప్రభాతవార్త:*



కనీస వేతనాలు ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఈనెల 20వ తేదీన నిర్వహించే సార్వత్రిక సమ్మెకు కార్మికులు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మలగూడెం యాదయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కూరెళ్ల గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశము దగ్గరికి వెళ్లి ఆయన కూలీల సమస్యలను అడిగి తెలుసుకొని సార్వత్రిక సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో, వ్యవసాయ రంగంలో తిరోగమన సంస్కరణలు, విధానాలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీని ఎత్తివేయాలని కుట్రలను చేస్తూ అనేక కొత్త కొత్త జీవోలను తెస్తూ కార్మికుల బతుకులతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు తగ్గించడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 1.10 కోట్ల మందికి పైగా ఉపాధి హామీ కూలీలు ఉంటే అందులో 54.85 లక్షల మంది ఉపాధి హామీలో పని చేస్తున్నారని వారికి ఈ సంవత్సరము 12 కోట్ల పని దినాలు అవసరం ఉంటే కేంద్ర ప్రభుత్వము కేవలము 6.5 కోట్ల పని దినాలను మాత్రమే అనుమతించిందని అన్నారు. పెద్ద ఎత్తున కూలీల సంఖ్య పెరిగి పని దినాల డిమాండ్ పెరిగిన పరిస్థితులలో పని దినాలు పెంచేది పోయి ఎట్లా తగ్గిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీకి 2.5 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజుకు కనీస వేతనం రూ. 600 ఇవ్వాలని, ఆధారిత చెల్లింపును నిలిపి వేయాలని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని, ప్రమాద బీమా సౌకర్యము 10 లక్షలు ఇవ్వాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలనే డిమాండ్ తో నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెను పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘం మండల కన్వీనర్ వేముల బిక్షం, మండల కమిటీ సభ్యులు మరిపెల్లి మల్లయ్య, తుమ్మలగూడెం గీత, ఉప్పల పద్మ, ఉప్పల ఉపేంద్ర, కొమ్ము అందాలు, ఐలమ్మ, ఉప్పుల రాములమ్మ, ఉప్పల్ వెంకటయ్య, బోయిని రవి, హనుమంతుల మల్లమ్మ, ఎండి మహబూబ్, గద్దం అందాలు, నార్కపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల కార్యదర్శి గా బాత్క నరేష్ యాదవ్

*రామన్నపేట, మే15 ప్రభాతవార్త*



బిజెపి మండల కార్యదర్శిగా జనం పల్లి గ్రామానికి చెందిన బాత్క నరేష్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం బిజెపి మండల సమావేశంలో ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి తన ఎన్నికను ప్రకటించినట్లు నరేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, రాబోయే ఎన్నికలలో పార్టీ విజయానికి కృషి చేస్తానని, అలాగే తన ఎన్నికకు సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి కి, పార్టీ మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

# ఎల్ఈడి లైట్లు బహుకరణ

*ఆత్మకూరు(ఎం) మే 15 ప్రభాతవార్త:*



మండలంలోని పల్లెపాడు గ్రామానికి చెందిన కొత్తపల్లి గోవర్ధన్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా వీధి దీపాలను గ్రామపంచాయతీకి విరాళంగా అందజేశారు. గురువారం రేహ్ శ్రీ ఫౌండేషన్ తరపున 50 ఎల్ఈడి లైట్లు, ఓల్డర్స్ ను గ్రామపంచాయతీ సెక్రటరీ సుజాతకు బహుకరణ చేసి మానవత్వంను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక సేవలను అలవర్చుకోవాలని, మన స్థాయిలో మనకు తగిన విధంగా మన వంతుగా ఈ సామాజిక కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుబ్బూరు వెంకటేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుజాత, కారోబార్ ఎండి రఫీక్, దాసరి ఎలందర్, సుబ్బూరు కనకయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మశాల కమిటీ చైర్మన్ గా మంచికంటి కృష్ణ మూర్తి

*భువనగిరి రూరల్ మే 15 ప్రభాతవార్త*



:భువనగిరి పట్టణం లోని మహాలక్ష్మి ధర్మశాల కమిటీ ని గురువారం ఇండోమెంట్ ఎస్ ఐ లక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చైర్మన్ తో పాటు కమిటీ సభ్యులుగా బేలిదే ఆనంద్,జాలూరు కృష్ణ మూర్తి, కుకడపు సంతోష్ కుమార్, రంగా పద్మావతిలను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతు స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ధర్మ శాల అభివృద్ధి కి కమిటీ సభ్యులతో కలిసి కృషి చేస్తామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిగా గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ,పొత్నాక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, కృష్ణ యాదవ్, కైరం కొండ వెంకటేష్, పడిగేలా ప్రదీప్, కొత్త నర్సింహా స్వామి, దిద్దికడి నర్సింగ్ రావు,రచ్చమల్ల రమేష్, బాలేశ్వర్.గోవర్ధన చారి తదితరులు పాల్గున్నారు.

## ఉపాధి హామీ పనులపై అధికారుల సమీక్ష

*ఆత్మకూరు(ఎం) మే 15 ప్రభాతవార్త :*

ఉపాధి హామీ పథకం కింద మండలంలోని అన్ని గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించాలని ఎంపీడీవో జె రాములు నాయక్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లతో గురువారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరుగుతున్న పనుల గురించి సమీక్షి ంచిన ఆయన వచ్చే వారం చేపట్టబోయే పనుల గురించి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో పనులు కోరిన ప్రతి కుటుంబానికి వందరోజుల పనిని కల్పించాలని ఆదేశించారు. పని దినాలను పంచాయతీల వారీగా విభజించి ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్కు టార్గెట్లను నిర్దేశించినట్లు పేర్కొన్నారు. టార్గెట్ ప్రకారం పనుల డిమాండ్లు పెట్టి ప్రతి గ్రామంలో కూలీలకు విధిగా పనులు కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయించి డబ్బులు వచ్చేలా చూడాలని తెలిపారు. ఏప్రిల్, మేలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మండుటెండలో కాకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే కూలీలతో పనులు చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీవో బొడిగ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# కరసేవకునికి నివాళులర్పించిన గూడూరు

*బీబీనగర్ మే 15 ప్రభాతవార్త:*

మండలంలోని లక్ష్మీదేవి గూడెం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు, బూతు అధ్యక్షుడు, బాబ్రీ మసీద్ కూల్చివేతలో కరసేవకుడిగా క్రియాశీలకంగా పని చేసిన మిర్యాల లక్ష్మయ్య అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి గురువారం మిర్యాల లక్ష్మయ్య మృదేహానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఇంజమూరి ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షుడు భువనగిరి సదానందం గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు సురకంటి జంగారెడ్డి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు గాదె లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాసరెడ్డి, తంతరపల్లి అమర్ లింగం గౌడ్, నరసింహ్మ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఇంటిస్థలం,ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

## ఆర్డీవోకు వినతిపత్రం అందజేత

*గట్టుప్పల్,15మే,ప్రభాతవార్త:*

అంతంపేట గ్రామంలో ఉన్న నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి,ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో గతంలో నిరుపేదలకు ఇచ్చిన భూమిని,ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ గురువారం ఆర్డీవో శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అంతంపేట గ్రామంలో నిరుపేదల ఇండ్ల స్థలాలకు సర్వే నెంబర్ 6/ఉ లో పట్టాలు ఇచ్చారని,భూమివద్దకు లబ్దిదారులు వెళితే



అధికారులు అడ్డగిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.గ్రామంలో నిరుపేదలను గుర్తించి 1999లో ఆనాటి ప్రభుత్వం 150మందికి పట్టాలు ఇచ్చారని,తమ గ్రామంలో గుడిసెలు వేసుకుంటే డబల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారని అన్నారు.అట్టి స్థలంలో మౌలిక సదుపాయాలులేకపోవడంతో ఇండ్ల నిర్మాణం చేయలేదని,ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంవలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య,చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ,గట్టుప్పల మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్,గ్రామశాఖ కార్యదర్శి అయితరాజు లక్ష్మయ్య,గూడెం నరసింహా,పెంటయ్య,సిపిఎం అంతంపేట నాయకులు తెలుసూరి సైదులు,మాదగోని కోటమ్మ,సత్తమ్మ,నరసింహా,శ్రీరాములు,తదితరుల ు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందిస్తాం

### ఎంపీ చామల, ఎమ్మెల్యే వేముల

*చిట్యాల రూరల్, మే 15, ప్రభాతవార్త :*





గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకే వెలిమినేడుకు నైట్ హాల్ట్ బస్సు సర్వీసును ప్రారంభించామని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాలమండలంలోని వెలిమినేడు దిల్ సుఖ్ నగర్ నైట్ హాల్ట్ బస్సును గురువారం వారు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే, స్థానిక నాయకులు టికెట్ తీసుకొని బస్సులో ప్రయాణించారు. ఈసందర్భంగా వారు గతంలో దిల్ సుఖ్ నగర్ నుండి వెలిమినేడు నైట్ హాల్ట్ బస్సు సర్వీసు ఉండేదని, కానీ గత కొన్నేళ్లుగా బస్సు రాకపోవడంతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రయాణికుల సౌకర్యార్థం నైట్ హాల్ట్ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని ఎమ్మెల్యేతో కలిసి ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తో చర్చించినట్లు ఆయన తెలిపారు. ఇటీవల వెలిమినేడు ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనూ వినతిపత్రం అందజేశారు. ఈనేపథ్యంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ నైట్ హాల్ట్ బస్సు సర్వీసును పునరుద్ధరిస్తూ ఆదేశాలు జారీచేశారు. గురువారం నుండి బస్సు సర్వీసును పునరుద్ధరించి ప్రారంభించారని పేర్కొన్నారు. ప్రజలు బస్సు సర్వీసును సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో జయలక్ష్మి ౖ, ఏఎంసీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వెలిమినేడు పంచాయతీ కార్యదర్శి తాడికొండ లింగస్వామి, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ ౖనర్సింహ్మా, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ జడల చినమల్లయ్య, బుర్రి రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్, నాయకులు బట్టు అయిలేష్, కొంపెల్లి వెంకట్ రెడ్డి, సుర్కంటి సత్తిరెడ్డి, అంతటి నర్సింహ, గోలి గణేష్, అర్రూరి శ్రీశైలం, జైకాని నాగరాజు, బొబ్బల రాంరెడ్డి, ఏర్పుల పరమేష్, మల్లెబోయిన మల్లేష్ పాల్గొన్నారు

## పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

*చిట్యాల రూరల్, మే 15, ప్రభాతవార్త :*

కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం పొందలేని పేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం



కొండంత అండగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని తన స్వగృహంలో ఆగ్రామానికి చెందిన జనపాల రామనర్సయ్యకు సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన రూ.28,500 వేల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, జనపాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

### ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



*చిట్యాల రూరల్, మే 15, ప్రభాతవార్త*

:అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో 55 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆయన భూమిపూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపికలో అధికారులు ఎలాంటి తప్పిదాలు చేయవద్దని, అర్హులైన వారికి న్యాయం చేయాలని అన్నారు. గ్రామాల్లో నివాసం ఉంటూ ఇల్లు లేకుండా ఉన్న వారిని లబ్ధిదారులుగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు గృహాలను నిర్మించుకోవాలని కోరారు. దశాబ్ద కాలంలో గత ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేక పోయిందని ఎంతోమంది ఆశతో ఇండ్ల కోసం ఎదురు చూసి విసిగిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అర్హులందరికీ దశల వారీగా ఇల్లు మంజూరవుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వంపై ప్రతి పక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు. వట్టిమర్తి గ్రామ పరిధిలో లింకు రోడ్డును వేయిస్తామని, సమస్యలను పరిష్కరిస్తామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో జయలక్ష్మి ౖ, ఏఎంసీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వెలిమినేడు పంచాయతీ కార్యదర్శి తాడికొండ లింగస్వామి, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ ౖనర్సింహ్మా, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ జడల చినమల్లయ్య, మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్, నాయకులు బట్టు అయిలేష్, కొంపెల్లి వెంకట్ రెడ్డి, సుర్కంటి సత్తిరెడ్డి, అంతటి నర్సింహ, గోలి గణేష్, అర్రూరి శ్రీశైలం, జైకాని నాగరాజు, బొబ్బల రాంరెడ్డి, ఏర్పుల పరమేష్, మల్లెబోయిన మల్లేష్ పాల్గొన్నారు.

## బీజేపీ మండల ప్రధానకార్యదర్శిగా నరేష్

*చిట్యాల రూరల్, మే 15, ప్రభాతవార్త*



మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన గరిషె నరేష్ బీజేపీ మండల ప్రధానకార్యదర్శిగా నియమితుల య్యారు. ఆపార్టీ మండల అధ్యక్షుడు పీకే వెంకన్న బుధవారం కార్యవర్గం జాబితాను ప్రకటించారు. జాతీయవాద ఉద్యమాలకు ఆకర్షితుడైన ఆయన చిన్ననాటి నుండి ఆర్ఎస్ఎస్, విద్యార్థి దశలో ఏబీవీపీలో కళాశాల అధ్యక్షుడిగా, చౌటుప్పల్ పట్టణ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శిగా, బీజేవైఎం చిట్యాల మండల అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం బీజేవైఎం నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గా పనిచేస్తున్నారు. నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన పదవీ బాధ్యతలను శక్తివంచన లేకుండా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మైళ్ల నరసింహ, మండల అధ్యక్షుడు పీకే వెంకన్నకు కృతజ్ఞతలు తెలిపారు.




## నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన కుంభం



*మునుగోడు మే 15 ప్రభాత వార్త*

మునుగోడు మండలంలోని గూడపూర్ గ్రామపంచాయతీ పరిధిలో లక్ష్మి ౖదేవి గూడెనికి చెందిన ఎంపల్ల నరేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి గురువారం మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నరేష్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి రూ.20,000 ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మృతుని భార్యకు అవుట్సోర్సింగ్ ఉద్యోగం కల్పించేందుకు తానే స్వయంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. అలాగే నరేష్ పిల్లల చదువులకు అవసరమైన సహాయాన్ని అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, నాయకులు బూడిద లింగయ్య యాదవ్, పందుల భాస్కర్, ముచ్చపోతుల శ్రీనివాస్, బిసం విజయ్, పందుల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి




*నాంపల్లి,15మే,ప్రభాతవార్త:*

ఉపాధిహామీ కూలీలకు,ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొల్గూరి నరసింహ అన్నారు.గురువారం నాంపల్లిలో సంఘం సమావేశం బుషిపాక ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించారు. నరసింహ మాట్లాడుతూ కూలీలకు ఏడు వారాలుగా,ఫీల్డ్ అసిస్టెంట్లకు నాలుగు నెలలుగా వేతనాలు రావడంలేదని, అన్నారు.పని ప్రదేశాలలో సరైన సౌకర్యాలులేక ఇబ్బందులు పడుతున్నారని,మంచినీరు, టెంట్,ఓఆర్ఎస్,మెడికల్ కిట్ తదితర కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిదంగా కూలీలకు పని ముట్లు అందించాలని,200రోజులు పనిదినాలు,రోజువారి వేతనం రూ.700 ఇవ్వాలని డిమాండ్ చేశారు.పని ప్రదేశాలలో ఫోటో స్కానింగ్ విధానం ఎత్తివేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ఎండి జానిమియా, కార్యదర్శి చెడిబుద్ధి ఉషయ్య, నేరెళ్ల సైదయ్య,కోరె అంజయ్య,మాణిక్యాల రెడ్డి,గాదె వెంకటేశ్వర్లు, బి.యాదయ్య, జాను,సైదులు,నరసింహ,ఆదాము, పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను సన్మానించిన ఓంకారం

*చండూరు రూరల్,15మే,ప్రభాతవార్త:*



కస్తాల మాజీ సర్పంచ్ బొమ్మరబోయిన ప్రేమలత సైదులు వివాహ వార్షికోత్సవం సందర్భంగా గురువారం చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి,కేక్ కట్‌చేసి పలువురికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు,కల్లెం సురేందర్‌రెడ్డి,హైమద్,గంట విజయ్, గంట శ్రీనివాసులు,మాదగోని ఆంజనేయులు,కన్నెబోయిన నాగరాజు,వరికుప్పల సురేష్ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 15*

మండల కేంద్రంలోని శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దివ్య కళ్యాణోత్సవం దేవాలయము ప్రాంగణంలో కన్నుల పండుగలా జరిగింది.దేవాలయ స్థాపన జరిగి ఏడు 7సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేవస్థానం వ్యవస్థాపకులు పెందోట సోమయ్య ఆధ్వర్యంలో బ్రహ్మంగారి కళ్యాణ వేడుకలు శాస్త్రోక్తంగా ఘనంగా జరిగినవి. ఈ వేడుకకు నకిరేకల్ సబ్ ఇన్స్పెక్టర్ గడగోజు కృష్ణమాచారి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ నల్గొండ గౌరవ అధ్యక్షులు కొండూరు కృష్ణమాచారి, గౌరవ అతిథులుగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాలయ చైర్మన్ దంపతులు చొల్లేటి బ్రహ్మ చారి సుభద్ర, గడగోజు కనకాచారి ధర్మపత్ని రమాదేవి మూలవిరాట్ స్వాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. .బుగోజు రామలింగా చారి గుంటోజు రమేష్ సలహాదారులు, చొక్కోళ్ళ పుష్పగిరి దేవాలయ ధర్మకర్తలు పెందోట బిక్షమాచారి,కంచర్ల జానా చారి స్వామివారి కల్యాణ మహోత్సవం శుభ సందర్భంగా స్వామివారి అన్నప్రసాదం దాతలు సంకోజు వాసు ధర్మపత్ని ఉమా, నకిరేకల్ వాస్తవ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామివారి ప్రతిష్టాత్మక భేతోజు సత్యనారాయణ శాస్త్రి , దేవాలయ అర్చకులు ఉత్తరపల్లి అనంతచార్యులు కళ్యాణోత్సవం నిర్వహించారు.

## కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి



*కట్టంగూర్, మే 15, ప్రభాతవార్త*

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు కు నిరసనగా మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు కోరారు. గురువారం కట్టంగూర్లో సిఐటియు ఆధ్వర్యం లో పోస్టర్ ఆవిష్కరణలో మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక విధానాలను కార్పొరేటు అనుకూల చర్యలను దూకుడుగా ముందుకు తీసుకపోతుందని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను ఏర్పాటుచేసి కార్మికులను కట్టు బానిసలుగా చేయడం కోసం ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ పొడిచేటి సులోచన, కో కన్వీనర్ గుడుగుంట్ల రామకృష్ణ, ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పొడిచేటి లింగయ్య, అక్బర్ సలీం, భవన నిర్మాణ మండల నాయకులు బుల్లెద్దు లక్షీ మ్రనారాయణ, హమాలి మండల్ నాయకులు ఎరుకల శ్రీను, రైతు సంఘం మండల నాయకులు పెంజర్ల కృష్ణ మండల నాయకులు ముస్కు రవీందర్, ఆశ ఆశా వర్కర్స్ చెరుకు జానకి, అంతటి సంతోష పాల్గొన్నారు

## కాశింపల్లి టూ వేములవాడ, కొండగట్టు పాదయాత్ర

*భూపాలపల్లి రూరల్, మే 15, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిదిలోని కాసింపల్లి గ్రామానికి చెందిన చల్లూరి మహేష్, బౌతు రాకేష్, రాయం చందు పాదయాత్రగా వేములవాడ, కొండగట్టుకు గురువారం తరలివెళ్లారు. అర్ధమండల హనుమాన్ దీక్ష వేసుకున్న యువకులు విరమణలో భాగంగా పాదయాత్రగా వేములవాడ రాజేశ్వరస్వామి, అలాగే, కొండగట్టు అంజన్న స్వామిని దర్శించుకునేందుకు పాదయాత్రగా వెళ్లరు. 23న జయంతి ఉండనున్న ప్రవత్వంతో ముందు స్తుగానే స్వాములు జయంతి నాటికి కొండగట్టుకు చేరుకునేలా ప్రణాళికలు రూపొందించుకున్నారు. గ్రామంలోని ప్రత్యేక పూజలు చేసి ఇరుముడులు కట్టుకున్నారు. కుటుంబ సభ్యులు, ఆశీర్వచనాలు ఇచ్చి సాగనంపారు.

## మొక్కల పెంపకంపై నిర్లక్ష్యం వహించొద్దు

*కట్టంగూర్ మే 15 ప్రభాతవార్త*



మ్తండలంలోని కురుమర్తి గ్రామ నర్సరీని గురువారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి డిఆర్డిఓ వై. శేఖర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈనర్సరీ సందర్శనలో భాగంగా మొక్కలను ఏడు విభాగాలుగా విభజించి బోర్డులు ఏర్పాటు చేయవలసిం దిగా ఆదేశించారు. అలాగే సంబంధిత నర్సరీలలో షిఫ్టింగ్ గ్రేడింగ్ పనులు చేయించాలని, జూన్ చివరి వారం వరకు మొక్కలు రెండున్నర నుండి మూడు ఫీట్ల వరకు ఎదుగుదల ఉండేలా చూడాలని, మరియు పెన్షన్ సంబంధిత విషయాలు పూర్తిస్థాయిలో పరిశీలించాలని మండలంలో ఉపాధి హామీ పనులకు సంబంధించి యావరేజ్ వే జ్ 307 రూపాయలకు తగ్గకుండా చూడాలని, ఇట్టి విషయంలో ఏపీఓని మరియు మండల సిబ్బందిని ఆదేశించారు . మండలంలోని నారెగూడెం, ఎరసానిగూడెం గ్రామాలకు సంబంధించిన నర్సరీలను పూర్తిస్థాయిలో పరిశీలించి నివేదిక సమర్పించాలని ఎంపీఓ చలపతిని ఆదేశించారు. ఈర్యక్రమంలో క్లస్టర్ ఏపీడి బి.యల్. నర్సింహా రావు, ఎంపీఓ చింతమల్ల చలపతి, ఏపీఎం కస్పరాజు సైదులు, కార్యదర్శులు కట్టబోయిన పెద్దయ్య యాదవ్, టి.జయసుధ, శేఖర్, ఈసి శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



*కట్టంగూర్, మే 15, ప్రభాతవార్త*

మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పైన చేస్తున్న ముప్పేట దాడికి వ్యతిరేకంగా ఈ నెల 20న 10 కేంద్ర కార్మిక సంఘాలు చేస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు పిలుపునిచ్చారు. గురువారం ఆశా వర్కర్లు కట్టంగూరు మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మె సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం వందేళ్ళ క్రితం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా మార్చే కుట్ర పన్నుతుందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం మరో ప్రతిఘటన పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ జిల్లా కమిటీ సభ్యురాలు చెరుకు జానకి, కట్టంగూరు ఉపకేంద్రం ఆశ వర్కర్ నాయకురాలు అంతటి పద్మావతి, అబ్బగోని సంతోష, పొడిచేటి సునీతా, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## 100 మందికి అన్నదానం



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 15*

ఎల్లారెడ్డిగూడెం బిఎస్పి గ్రామ శాఖ అధ్యక్షుడు సిరిపంగి దిలీప్ కుమార్ వసుమతి మాతృమూర్తి అయిన సిరిపంగి భారతమ్మ ఆరవ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్ధం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజు ఆధ్వర్యంలో ప్రతినిత్యం నిర్వహిస్తున్న బాటసారులకు అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆమ వంతు దాతృత్వం అందించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సిరిపంగి నర్సింహ, రిత్విక్ తేజ్, అద్విక్ తేజ్ , గద్దపాటి వెంకన్న, మేడి వాసుదేవ్, మేడి అశోక్ ,పాలే మహేష్ ,సిరిపంగి భూపాల్ ,తోటకూరి స్వామి, నారపాక రాజు, పల్ల భరత్ ,దండు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు మాట్లాడుతూ మన జవితంలోని ముఖ్యమైన రోజులను ఈ విధంగా పేద వారికి కడుపునిండా అన్నంపెట్టి వారి దీవెనలలో మన ఆనందాన్ని పొందాలని అందుకు మనం సంస్థకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.




## ఉత్తమ వీపిఓగా బోడ వెంకటేశ్వర్లు

*కట్టంగూర్, మే 15, ప్రభాతవార్త*



జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పోలీసు అధికారి (విపిఓ) గా స్థానిక పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్, బొల్లేపల్లి గ్రామ పోలీసు అధికారిగా పనిచేస్తున్న బోడ వెంకటేశ్వర్లు అవార్డు అందుకున్నారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సమర్థవంతంగా గ్రామ పోలీసు అధికారులుగా పనిచేసిన ఐదుగురికి ఈ మేరకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఉత్తమ అవార్డు పంపిణీ చేశారు. వీరిలో బొల్లెపల్లి గ్రామ పోలీస్ అధికారిగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు కు అవార్డు కింద నగదు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా ఏర్పాటు చేసిన విపిఓ వ్యవస్థ ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. ఈ వ్యవస్థ శాంతి భద్రతల పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న వెంకటేశ్వర్లను కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ అభినందించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన విధి నిర్వహణలో సహకరించిన బొల్లెపల్లి గ్రామస్తులు, నల్లగొండ డీఎస్పీ కొలను శివరాం రెడ్డి, నకిరేకల్ రూరల్ సీఐ కొండల్ రెడ్డి, ఎస్సై యం. రవీందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు అందుకున్న తాను మరింత సమర్థవంతంగా పనిచేస్తానని చెప్పారు.

## బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రం అందచేత



*చిట్యాల, మే 15, ప్రభాతవార్త*

మున్సిపాలిటీ పరిధిలోని శివనేనీగూడెం గ్రామంలోని శ్రీ పార్వతీ సమేత మహా లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కి గురువారం దేవాలయం బాధ్యులు అందజేశారు. ఈనెల 18 నుండి 20 వరకు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## టీయూడబ్ల్యూజే నూతన కార్యవర్గం ఎంపిక

*చిట్యాల, మే 15, ప్రభాతవార్త*

టీయూడబ్ల్యూజే హెచ్ 143 చిట్యాల మండల పూర్తిస్తాయి కమిటీనీ



నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కారంపూరి మధు, ప్రధాన కార్యదర్శి వాసా రామ్మోహన్, కోశాధికారి చెన్నోజు చంద్రశేఖర్, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుస్సా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు మూడ వేణు, చిర్రబోయిన మల్లేష్, నియోజకవర్గ ఇంచార్జ కొమ్ము గిరి ల ఆధ్వర్యంలోపూర్తిస్థాయి కమిటీని ఎన్నుకొన్నారు. కార్యనిర్వాహణ కార్యదర్శి గా గుండ్లపల్లి వెంకన్న, కార్యదర్శులుగా అంతటి శ్రీనివాస్, బండ నవీన్,సహాయ కార్యదర్శిగా కంచుకొమ్ముల అనిల్, సాంస్కృతిక కార్యదర్శి గా మూడ వెంకటాద్రి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు జిట్టా నరేష్, కొల్లోజు శ్రీకాంత్, కొమిడాల మహేందర్ రెడ్డి, దేశగోని సాయికుమార్ పాల్గొన్నారు.

# దేవరకొండ లో రెచ్చిపోతున్న దొంగలు

## తాళం వేసిన ఇండ్లే లక్ష్యం

## చోరీలతో ఆందోళన చెందుతున్న ప్రజలు

## అనుమానస్పద వ్యక్తులపై లోపించిన నిఘా





*దేవరకొండ, మే 15, ప్రభాతవార్త:*

దేవరకొండలో దొంగలు రెచ్చిపోతున్నారు. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్నారు. పలు వరుస చోరీ ఘటనలతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా దేవరకొండ పట్టణంలో చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయి. శుభకార్యాలు, ఇతర పనుల నిమిత్తం ప్రజలు ఇంటికి తాళం వేసి కుటుంబంతో సహా ఊరికి వెళ్తున్నారు. ఇదే అదనుగా దొంగలు కాలనీలో రెక్కి నిర్వహిస్తూ తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తూ రాత్రి, పగలు తేడా లేకుండా దొరికిన కాడికి దోచుకెళ్తున్నారు. పట్టణంలో ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు వివిధ వ్యాపార రంగాలలో కూలీలుగా చేరి పని చేస్తున్నారు. దీంతో రోజురోజుకు కూలీల సంఖ్య పెరుగుతుంది. వారంతా పట్టణంలోని శివారు ప్రాంతాలు, కాలనీలలో నివాసం ఉంటున్నారు. ఖాళీ సమయాలలో అన్ని చోట్ల కనిపిస్తుంటారు. దీంతో అనుమానస్పద వ్యక్తులపై నిఘా లోపిస్తుంది. ఎవరు సామాన్యులు. ఎవరు దొంగతనాలు చేయడానికి గస్తీ నిర్వహిస్తున్నవారో అర్థం కాని పరిస్థితి పట్టణంలో ఏర్పడింది. పట్టణంలో రాత్రిపూట పెట్రోలింగ్ సరిగా లేకనే చోరీలు ఎక్కువ అవుతున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. బుధవారం రాత్రి పట్టణ సమీపంలో ఉన్న మిషన్ కాంపౌండ్ (టీచర్స్ కాలనీలో) పాస్టర్ కిన్నెర వేణు ఇంట్లో కూడా దొంగలు పడ్డారు. ఇంటి యజమానితో సహా వ్యక్తిగత పనుల మీద ఊరికి వెళ్లగా డోర్ గొళ్ళెం స్క్రూ ఇప్పి ఇంటి లోపల చొరబడి 3 తులాల బంగారం, రూ. 7000 నగదు, 5 తులాల వెండి (గొలుసులు) చోరీ చేశారు. గురువారం ఉదయం ఇంటిలో పనిచేసే పనిమనిషి వచ్చి చూడగానే డోరు తీసి ఉండడంతో యజమాని వేణుకు సమాచారం అందించడంతో వెంటనే తమ ఇంటికి వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు బాధితుడు పాస్టర్ వేణు గురువారం తెలిపారు.

# హాలియా శివాలయంలో జరుగుతున్న ఇబ్బందులపై కలెక్టర్ కు ఫిర్యాదు

*హాలియా, ప్రభాతవార్త, మే 15:*



హాలియాలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న ఇబ్బందుల గురించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సమక్షంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు గురువారం సాగర్ లో వినతిపత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో హాలియాలోని పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ డిడ్ పేరు మీద ఎమ్మార్వో ప్రొసీడింగ్స్ తప్పుడు కాగితాల ద్వారా

# జాతీయ కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

*చౌటుప్పల్, మే 15 ప్రభాతవార్త*



మే 20న నిర్వహించే జాతీయ కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ట్రాన్స్‌పోర్టు కార్మికులు గురువారం మల్కాపురంలో మోటార్ వాహన ర్యాలీ నిర్వహించారు. మైసమ్మ ఆలయం నుంచి ఇండ్రస్టీయల్ పార్కు మీదుగా పారిశ్రామిక ప్రాంతంలో ట్రాక్టర్లు, మినీ గూడ్స్‌తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర కమిటీ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ట్రాన్స్‌పోర్టు డ్రైవర్లకు 10 సం.రాల జైలు శిక్ష, రూ.7 లక్షల జరిమానా విధించే బిఎన్ఎస్ 106(1)(2) సెక్షన్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. ఐక్య ఉద్యమాలతోనే తమ న్యాయమైన హక్కులను సాధించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి.పాషా, నాయకులు బత్తుల దాసు, శ్రీనివాస్‌రెడ్డి, ఉమర్, రమేష్, బాలరాజు, స్వామి, జావిద్, దేవయ్య, సుంకరి రమేష్, కృష్ణ, మధుసూదన్‌రెడ్డి, లింగస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సంజీవరెడ్డి, మీసాల రవి, మహేష్ తదితరులున్నారు.


# క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*రామన్నపేట,మే 15 ప్రభాతవా*



20వ తేదీన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన సందర్భంగా వారి కుమారుడు వేముల విపుల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ టోర్నమెంట్ నకరేకల్ లో ప్రారంభిస్తున్నామని రామన్నపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ తెలిపారు. ఈనెల 18 వ తారీకు లోపు ఆసక్తి కల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నకిరేకల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు పున్న అమరేందర్,నోముల ప్రవీణ్, క్రాంతి, శివ, రవి, సాయి సాయి, అజార్, రిజ్వాన్, యశ్వంత్, కృష్ణ, మచ్చ గిరి, రంజిత్ సునీల్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ వార్త



# శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో కీర్తనలు

*మేళ్లచెరువు మే 15 ప్రభాతవార్త*



స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీసేవ ఉత్సవములు, పంచామృత అభిషేకములు, హారతులు, శ్రీదత్తాత్రేయస్వామివారికి సహ స్రనామ అర్చనలు, అభిషేకములు, గుడి సేవలు, దైవనామ స్మరణభజనలు, కీర్తనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 20వ తేదీన జరిగే సమ్మెను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ ఆవిష్కరణ

*పెద్దవూర మే 15 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో సమ్మె పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు ఈ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చి కార్మికులను బానిసలుగా మార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవస్థ ఉందన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని చెప్పి దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఆల్ ట్రేడ్నియన్స్ దేశవ్యాప్తంగా పిలుపు వేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే పెద్దవరం మండల కేంద్రంలో రేపు 20వ తారీకు జరగబోయే సమ్మెను జయప్రదం చేయుట కొరకు కార్మికులు కర్షకులు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని చెప్పి కోరుతూ ఎస్.కె బషీర్ సీఐటీ యూ జిల్లా కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామపంచాయితీ కార్మిక సంఘనాయకులు మంగ రెడ్డి మండల అద్యక్షుడు, ప్రభాకర్ మండల కార్యదర్శి, అంజి రెడ్డి,మైను, శంకర్ ,హనుమంతు, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ ఎఫ్ పథకం నిరుపేద ప్రజలకు వరం లాంటిది

*నల్గొండ .ప్రభాతవార్త .మే 15*

వివిధ అనారోగ్యా కారణాల రిత్యా వివిధ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న 37 మందికి సీఎంఆర్ చెక్కుల పంపిణీ... 14 లక్షల 66 వేల 500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి...ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సంవత్సరానికి దాదాపు 1000 కోట్లకు పైన రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ నిరుపేదలకు ఆసరాగా నిలుస్తుంది..... సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేద ప్రజలకు వరం లాంటిది. పార్టీలకతీతంగా సిఎంఆర్ ఎఫ్ పథకం ఇవ్వడం హర్షించదగ్గ విషయం... సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు .



# లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్న మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్

-తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతం పలికిన ఆలయ అధికారులు.
-స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రపంచ సుందరీమణులు..
-400 మంది పోలీసులతో భారీ బందోబస్తు...



**యాదగిరిగుట్ట మే 15 ప్రభాతవార్త:**
ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీ ృ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ప్రపంచ సుందరిమణులు



మిస్ వరల్డ్-2025 పోటీదారులు గురువారం యాద్రాద్రి



శ్రీ లక్ష్మీ ృ నరసింహ స్వామి వారి ఆలయానికి చేరుకొని సందడి చేశారు సుందరీమణులు ముందుగా కొండపైన అఖండ దీపం వద్దకు చేరుకొని అఖండ దీపం వెలిగించారు అనంతరం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం కోలాటాలు భరతనాట్యలతో స్వాగతం పలకగా తూర్పు రాజగోపురం వరకు చేరుకున్నారు.అనంతరం తూర్పు రాజగోపురం ప్రక్కన ఏర్పాటుచేసిన స్టేజిపై నిలబడి స్వామివారి బంగారు గోపురాన్ని తిలకిస్తూ ఫోటోలు దిగారు .అనంతరం తూర్పు రాజాపురం ద్వారా ఆలయంలోనికి ప్రవేశించి స్వామివారి బంగారు రాజ గోపురాన్ని దర్శించుకున్నారు త్రితల రాజగోపురం గుండా ఆలయంలోకి ప్రవేశించి క్షేత్రపాలకు ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు .నేరుగా ఆలయ ముఖముండపంలోని స్వామివారి ధ్వజస్తంభం వద్దకు చేరుకొని ఒక్కొక్కరుగా ధ్వజస్తంభానికి నమస్కరించుకున్నారు అనంతరం



స్వామివారి గర్భాలయంలో స్వయంభు లక్ష్మీ ృ నరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం ఆలయ ముఖ మండపం లో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మీ ృనరసింహచార్యులు ఆశీర్వచనం చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి. డిఇఓ భాస్కరాచార్యులు. ఎఇఓ రఘు ఏఈఓ రమేష్ చేతుల



మీదుగా స్వామివారి జ్ఞాపికలు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.అనంతరం ఆలయ మాడవీధులు తిరిగి చూస్తూ ఆలయ మాడవీధులలో కృష్ణ శిలలతో ఏర్పాటుచేసిన కళాకృతులను పరిశీలిస్తూ చూశారు భరతనాట్య కళాకారులు ఆలయ మాడవీధులలో వివిధ కళాబంగిమలలో నిలబడి ఉండగా సుందరిమణులు కళాకారులతో ఆలయ ప్రాకారాల్లో ఫోటోలు దిగారు.ఆలయ ప్రతిష్టను మహిమలను అడిగి తెలుసుకున్నారు ఆలయ పునర్నిర్మాణ విశేషాలు కళావైభవాలు కృష్ణ సిలతో ఆలయ నిర్మాణ విశేషాలు స్వామివారి ప్రత్యేకతలు అడిగి తెలుసుకున్నారు. పశ్చిమ రాజగోపురం గుండా ఆలయ బయటకు వచ్చి వేయించేపు మండపం ముందు ఫోటోలు దిగారు అనంతరం ఉత్తర రాజగోపురం ముందు కోలాటం కళాకారులతో సుందరిమణులు కోలాటం ఆడారు అనంతరం బ్యాటరీ వెహికల్స్ లో ఆలయ గెస్ట్ హౌస్ కి చేరుకొని అక్కడి నుంచి తిరుగు ప్రయాణం చేశారు .కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి. జిల్లా యంత్రాంగం ఆలయ డిఈఓ



భాస్కరాచార్యులు ఏఈవోలు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

# చండీశ్వర భవనాన్ని స్వాధీనం చేసుకుంటాం

-ముమ్మాటికి అది కురుమ కులస్తులదే -కురుమ ట్రస్టు చైర్మన్, అధ్యక్ష పదవికి యొగ్గే మల్లేష్ రాజీనామా చేయాలి

**ఆలేరు మే 15 ప్రభాతవార్త**
యాదగిరిగుట్ట పట్టణంలో దాతల సహకారంతో నిర్మించిన చండీశ్వర భవనాన్ని త్వరలో స్వాధీనం చేసుకుంటామని, ముమ్మాటికి అది కురుమ కులస్తులదే అని కురుమ సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ కర్ర వెంకటయ్య, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం లు అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలో కురుమ సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో యేగే మల్లేశం తీరుపట్ల రాష్ట్ర కురుమ కులస్తులు తీవ్రంగా మండిపడుతున్నారని తెలిపారు. కురుమ సంఘాల పేరుతో పదవులు అనుభవించి కులానికి చేసిందేమీ లేదని అన్నారు. వెంటనే కురుమ సంఘం అధ్యక్ష పదవి, కురుమ ట్రస్టు చైర్మన్ పదవి కి వెంటనే రాజీనామా చేయాలని డిమాండు చేశారు. గుట్టలో ఉన్న చండీశ్వర భవనం పేరుతో తమ స్వంత భవనాలను నిర్మించుకున్నామని వారు చెప్పడం సరైంది కాదన్నారు.భవనం వద్ద కురుమ కులస్తులు రావొద్దని చెప్పడం అవమానంగా ఉందన్నారు. ఇన్ని రోజులుగా చండీశ్వర భవనం కురుమ కులస్తులు వినియోగించు కున్నామని, ఇప్పుడు ఆ భవనం కేవలం మా సొంత భవనమని చెప్పుకుంటూ, ఆ భవనం విక్రయిస్తామని చెప్పడం అత్యంత బాధాకరమని అన్నారు. ఇదే విషయం గతంలోనే చెబితే నూతన కురుమ సత్రం నిర్మించుకునే వాళ్లమని అన్నారు. చండీశ్వర భవనం ప్రారంభోత్సవ సమయంలో కురుమ కులస్తులమంతా సంఘం నుంచి



డబ్బులు ఖర్చు పెట్టుకుని వచ్చామని,. ఎగ్గే మల్లేష్ చేసిన ఘటనతో స్వామి దేవస్థాన పరిదిలో కురుమ కులస్తులకు భవనం లేకుండా పోయిందని విమర్శించారు. రానున్న రోజుల్లో ఎగ్గే మల్లేషను కురుమ కులస్తులు తరిమికొట్టి రోజు వస్తుందని అన్నారు. మల్లేష్ వల్ల కురుమ కులస్తులకు ఏ ఒక్కరు కూడా న్యాయం జరగలేదని ఆయన స్వలాభాల కోసమే తన పదవులను వినియోగించాలని విమర్శించారు. ఎగ్గ మల్లేశా ఇకనైనా తన వంకర బుద్ధిని మానుకొని కురుమ కులస్తులకు చెందాల్సిన చండీశ్వర్ భవనాన్ని వెంటనే అప్పగించాలి లేనిచో సొంత స్థలాన్ని కొనుగోలు చేసి కురుమ సంఘ భవనాన్ని నిర్మించి కురుమ సంఘానికి ఆయన జాతీయం చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ఎగ్గే మల్లేష్ స్పందించి సంఘం భవనాన్ని కురుమ కులస్తులకు అందజేయలేనిచో భవనం గేట్ల తాళాలు బద్దలు కొట్టి భవనాన్ని స్వాధీనం చేసుకుంటామని అన్నారు దీనికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కులస్తులు ఏకం కావాలని కోరారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి వారి సన్నిధిలో కురుమ కులస్తులకు భవనం లేకుండా చేసిన యజ్ఞ మల్లేశ్‌పై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కురుమలు తిరగబడాలని పిలుపునిచ్చారు. మరో వారం రోజుల్లో గా ఆయన నుంచి ఎలాంటి స్పందన లేకుంటే ఆయన ఇల్లును కూడా ముట్టడించేందుకు సిద్ధంగా ఉండాలని కురుమ కులస్తులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కురుమ, ఆలేరు, యాదగిరిగుట్ట కురుమ సంఘం అధ్యక్షులు కౌడీ మహేందర్, పర్వతాలు, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేరపు రాములు, కురుమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఎగిడి శ్రీశైలం, రాష్ట్ర నాయకులు కాదూరి అ చ్చయ్య, బీర్ల మహేష్, మాజీ జడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరయ్య, పత్తి వెంకటేష్, కొన్న మల్లేష్, పిక్క శ్రీనివాస్, కుళ్ళ నర్సింహులు, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో ప్రపంచ సుందరీమణుల పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి

**యాదగిరిగుట్ట మే 15 ప్రభాతవార్త:**
:5:40 నిమిషాలకు లక్ష్మీ ృ నరసింహ స్వామి వారి కొండపైకి చేరుకున్నారు.5:48 నిమిషాలకు బ్యాటరీ వెహికల్స్ లో ఆలయం వద్దకు చేరుకున్నారు.5:50 నిమిషాలకు అఖండ దీపారాధన వద్దకు చేరుకున్నారు.5:51 నిమిషాలకు అఖండ దీపంలో నూనె పోసి దీపం వెలిగించారు. 5:55 నిమిషాలకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ప్రకారం కోలాటం నృత్యాలు



భరతనాట్యాలతో స్వాగతం పలకగా తూర్పు రాజగోపురం వద్దకు బయలుదేరారు.5:57 నిమిషాలకు తూర్పు రాజగోపురం చేరుకొని అక్కడ ఏర్పాటుచేసిన స్టేజిపై ఎక్కి స్వామి వారి బంగారు గోపురాన్ని తిలకిస్తూ ఫోటోలు దిగారు.6:02 నిమిషాలకు తిరిగి తూర్పు రాజగోపురం వద్దకు చేరుకున్నారు.6:06 నిమిషాలకు త్రిత్తల రాజగోపురం గుండా ఆలయంలోకి చేరుకున్నారు.6:09 నిమిషాలకు క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు.6:11 నిమిషాలకు ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు.6:12 నిమిషాలకు స్వామివారి ధ్వజస్తంభాని ఒక్కొక్కరుగా దర్శించుకుని నమస్కరించుకున్నారు.6: 14 నిమిషాలకు స్వామివారి ప్రధాన గర్భాలయంలో స్వయంభు లక్ష్మీ ృనరసింహస్వామి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.6:24 నిమిషాలకు అమ్మవారిని దర్శించుకున్నారు.6:28 నిమిషాలకు ఆలయ ముఖ మండపంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం నిర్వహించగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మీ ృనరసింహాచార్యులు ఆశీర్వచనం చేశారు.6:29 నిమిషాలకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి .ఆలయ డిఈఓ భాస్కరాచార్యులు. ఏఈఓ రఘు. ఏఈఓ రమేష్ బాబు. స్వామివారి జ్ఞాపకాలు ప్రసాదాలను అందజేశారు.6:36 నిమిషాలకు ఆలయ ప్రాకార మండపాలు కృష్ణశిలల కళా ఆకృతులు చూస్తూ ఫోటోలు దిగారు.6:47 నిమిషాలకు పశ్చిమ రాజగోపురం గుండా ఆలయం బయటకు వచ్చారు.వేంచేపు మండపం వద్ద ఫోటోలు దిగారు.6:54 నిమిషాలకు ఉత్తర రాజగోపురం ముందు కోలాటం కళాకారులతో సుందరీమణులు కోలాటం ఆడారు.6:56 నిమిషాలకు బ్యాటరీ వెహికల్స్ లో ఆలయ గెస్ట్ హౌస్ కి చేరుకున్నారు.7:16 నిమిషాలకు తిరుగు ప్రయాణం చేశారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించటమే లక్ష్యం

త్రిపురారం.ప్రభాతవార్త:

రైతులు విత్తనంలో స్వయం సమృద్ధి సాధించడం తో పాటు అధిక దిగుబడులు ఇచ్చే మేలైన, నాణ్యమైన విత్తనాలు అందించడమే త మలక్ష్ యమని కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ ఎస్ శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం డాక్టర్ ఎన్. లింగయ్య తో కలిసి మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ శాఖ ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వివిధ పరిశోధన స్థానాల్లో విడుదల అయిన అధిక దిగుబడు లిచ్చే విత్తనాలను అందించేందుకు కార్యాచరణ రూపొందిం చిదన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలోని 33 జిల్లాలోని 594 మండలాల్లో 10,909 గ్రామాల్లోని రైతులకు వచ్చే నెల2న సాగు పెట్టుబడులను తగ్గించి, ఉత్పాదకతను పెంచి, స్వయం సమృద్ధి తో నాణ్యమైన విత్తనాల అందించడమే లక్ష యంగా రైతులకు అవగాహన




కల్పించనున్నట్లు తెలిపారు. వరిలో అధిక దిగుబడును ఇచ్చే సన్న రకం కేఎన్ఎం 16 38 రకం 4000 విత్తన కిట్లను జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# బుద్ధుడి విగ్రహం కూల్చిన నిందితులను కఠినంగా శిక్షించాలి

మిర్యాలగూడ. మే 15 ప్రభాతవార్త:

సంగారెడ్డి జిల్లా ముధోల్ గ్రామంలో బుద్ధుడు విగ్రహాన్ని కూల్చి దళితులపై దౌర్జన్యం చేసి దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షి ంచాలని జిల్లా ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ అన్నారు. గురువారం ఈ మేరకు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి దాడులకు పాల్పడిన అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తున్న అధికారులపై అట్రా సిటీ యాక్ట్ కింద కేసు నమోదు సమగ్ర విచారణ జరిపి దోషులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ జాడీ రాజు, బిఎల్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వస్కు ల మట్టయ్య, మాల మహానాడు జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లపల్లి రవి, ముళ్ళగిరి కాంతయ్య, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమడాల పరశురాములు,



క్రాంతి రణధీర్, పట్టణ అధ్యక్షులు ధైద జనార్ధన్, బీసీ సామాజిక రాష్ట్ర నాయకులు దారం మల్లేష్ యాదవ్, కోడి రెక్క మల్లయ్య, జయరాజ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మడుపు శ్రీనివాస్, విద్యాసాగర్, గిరి, బిక్షం, ఇమ్రాన్, శీను తదితరులున్నారు.

# అందాల రాశుల మీద ఉన్న శ్రద్ధ ధాన్యపు రాశుల మీద లేకపోయే

## రేవంత్ రెడ్డిచౌమహల్ల ప్యాలస్ లో అందాల భామలకు విందులు వినోదాలు...ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు పడిగాపుల

బొమ్మలరామారం మే 15 ప్రభాతవార్త :

అందాల రాశుల మీద ఉన్న శ్రద్ధ రైతు పండించిన దాన్య రాసుల మీద సోయి లేకపోయే అని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని హాజీపూర్, భూదాన్ పోచంపల్లి మండలం పెద్ద రావులపల్లి . శివ రెడ్డిగూడెం.కొనుగోలు కేంద్రాలను బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 30 రోజులు అయినా కంటా వేయడం లేదని రైతులు తమ గోడును వెల్లుబుచ్చుతున్నారని అన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని సకాలం లో కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు,కష్ట పడి పండించిన పంట వర్షాలు పడి తడిసిముద్దౌతాయోనని బిక్కు బిక్కు మంటూ బ్రతుకుతున్న రైతుల గోడు ప్రభుత్వానికి ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వానికి ప్రపంచ సుందరీమణుల మీద ఉన్న సోయి దేశానికి వెన్నుముక అయిన రైతన్నల మీద లేకపోయే అంటూ ధ్వజమెత్తారు,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కంటా వేయడం ఆలస్యం కావడం తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, రైస్ మిల్లర్ల తో రాష్ట్ర ప్రభుత్వం లోపాయికారి చీకటి ఒప్పందం పెట్టుకొని ఉద్దేశపూర్వకంగా జ్యాప్యం చేస్తున్నట్లు కొట్టొచ్చినట్టుగా కనిపిస్తోందన్నారు. కేంద్రంలో



నరేంద్ర మోడీ ప్రభుత్వం వడ్లకు మద్దతు ధర ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం సైంధవ పాత్ర పోషించడం వలన కొనుగోలు కేంద్రాల నుండి పొమ్మన లేక పొగ పెట్టినట్లుగా రైతులను వెళ్ళగొడుతూ ఏదో ఒక రేటుకు మిల్లర్లకు అమ్ముకునే పరిస్థితి ప్రభుత్వమే కల్పిస్తున్నదని శ్రీధర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆయన వెంట భాజపా జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పక్కీరు రాజేందర్ రెడ్డిలు ఉన్నారు. బొమ్మలరామరం మండల అధ్యక్షులు వినోద్ నాయక్. పోచంపల్లి మండల అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి. కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సురకంటి రంగారెడ్డి. కిసాన్ మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ చక్కారెడ్డి. మాజీ సర్పంచి రవీందర్ రెడ్డి. ఆనంద్ గౌడ్. మహేష్ గౌడ్. యువ మోర్చా నాయకులు ప్రవీణ్ రెడ్డి. రాండి రాంరెడ్డి. పకీర్ గోపాల్ రెడ్డి.నర్సింహ గౌడ్ పరిదా మహేశ్ యెల్లబోయిన భాస్కర్ .చీర గణేష్ .శశి రెడ్డి , పరమేష్ నాయక్ రైతులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులో సృజనాత్మకతను వెతికితీయండి

ఆత్మకూరు(ఎం) మే 15 ప్రభాత వార్త:

వేసవి శిక్షణ శిబిరాల్లో విద్యార్థులకు వారిలోని సృజనాత్మకతను వెతికితీయాలని మండల విద్యాధికారి కే. మహాదేవ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులకు ఈ నెల 31 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చదరంగం, చెస్, క్యారమ్స్, చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనునట్లు తెలిపారు. ఈ క్యాంపు లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులు ఎక్కువ మంది సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కందడి దశరథ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






# పోలిశెట్టి పాటలు ప్రజల గుండెల్లో ఉంటాయి

వేములపల్లి మే 15ప్రభాతవార్త




పోలిశెట్టి లింగయ్య అతిపేద కుటుంబంలో పుట్టి ప్రజల కష్టసుఖాలకు సంబంధించిన అనేక పాటలను రాయడమే కాకుండా ప్రజల మెప్పు పొందిన ప్రజా గాయకుడని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. గురువారం పోలిశెట్టి లింగయ్య 13వ వర్ధంతి సందర్భంగా వేములపల్లి మండలం సలుకునూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజానాట్యమండలి లో కళాకారుడుగా ఉంటూ పల్లె సుద్దులను సృష్టించి జన పదాల రచయితగా పేరు సంపాదించుకొని జానపద రంగంలోనే కాకుండా సినిమా రంగంలో కూడా అనేక పాటలు రచించి పేరొందిన మహాకవి రచయిత స్వరకల్పకుడని అన్నారు. కళాకారుల సూచన మేరకు సలుకునూరు చౌరస్తా వద్ద లింగయ్య విగ్రహం ఏర్పాటు కోసం కృషి చేస్తానని మిర్యాలగూడలోని కళాభారతి కి పోలిశెట్టి లింగయ్య పేరు పెట్టాలని కళాకారులు కోరగా సానుకూలంగా స్పందించారు. లింగయ్య కోసం సామాజిక కార్యక్రమాలు నిర్వహించడంలో ముందు ఉంటానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలికాంతారెడ్డి, అంకెపాక కోటేష్ కందుకూరి సుదర్శన్ బచ్చల కూరి శ్రీనివాస్, నకిరేకంటి కిరణ్, వేణు, ప్రతాప్,బాలు నాయక్, అంకెపాక శ్రీనివాస్, శోభన్ బాబు, బొట్టు శ్రీను, నల్ల శ్రీను, వేముల శ్రవణ్,కమల హాసన్, తదితరులు పాల్గొన్నారు

# సమ్మర్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి

## ఎంఈఓ సురేష్ రెడ్డి

బీబీనగర్, మే 15 ప్రభాతవార్త:



విద్యార్థులు సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి గార్లపాటి సురేష్ రెడ్డి అన్నారు. బీబీనగర్, కొండమడుగు తదితర ఉన్నత పాఠశాలల్లో గురువారం సమ్మర్ క్యాంపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజులపాటు క్యాంపులు నిర్వహించబడతాయని, ఇందులో విద్యార్థులకు రైటింగ్, పెయింటింగ్, ఆర్ట్స్, గేమ్స్, స్పెషల్ ఆక్టివిటీస్ నేర్పించబడతాయని తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించే సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు ధ్యానం ఉపన్యాస వ్యాసరచన క్రీడ పోటీలో పాల్గొనే విధంగా శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. సమ్మర్ క్యాంప్ లో విద్యార్థులకు స్నాక్స్ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు గుడిపాటి ఉమాదేవి, ఇందిరా ప్రేమ జ్యోతి, పాఠశాల చైర్మన్లు నవ్య, విజయలక్ష్మి ్మ, ఉపాధ్యాయులు విమలాదేవి, వెంకటమ్మ, రాజేశ్వరి, మురళి, యాకూబ్, బాలమణి, సి అర్ పి బాలయ్య, మాజీ జెడ్పిటిసి భాషబోయిన పెంటయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి, రాజ మల్లేష్, కడెం పాండురంగం, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమమే టిడిపి లక్ష్యం : శ్రీమన్నారాయణ

*హుజూర్ నగర్ టౌన్, , ప్రభాతవార్త :*

బీసీ బడుగు బలహీన వర్గాల అభివృద్దే తెలుగుదేశం పార్టీ లక్ష ్యమని అని తెలుగుదేశం పార్టీ హుజూర్ నగర్ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు అమర వరపు శ్రీమన్నారాయణ అన్నారు. గురువారం తెలుగు దేశం పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం పట్టణంలోని వర్తక సంఘం భవనంలో నిర్వహించా రు. ఈ సందర్భంగా పార్టీ జెండా ను ఆవిష్కరించిన అనంతరం ఆయన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష ్యంగా తెలంగాణలో తెలుగుదేశం పార్టీ నాయకులు కృషి చేయాలి అన్నారు. గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి మంచి అదరణ లభిస్తుందని , కొద్ది రోజుల క్రితం జరిగిన పెద్ద ఎత్తున జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమమే ఇందుకు నిదర్శనం అన్నారు.



హుజూర్నగర్ నియో జకవర్గంలో ఐదు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏకగ్రీ వంగా ఎన్నికైనట్లు తెలిపారు. మరో రెండు మండలాలలో పదవీ బాధ్యతల విషయంలో పోటీ నెలకొనగా పార్టీ అధిష్టానానికి నివేదిక అందించి అధి ష్టానం నిర్ణయం మేరకు తిరిగి నియా మకం చేపడతామని అన్నారు. నేరేడుచర్ల పట్టణ రూరల్ మండల కమిటీలను కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్, పార్లమెంట్ అడ్ హాక్ కమిటీ సభ్యులు బెల్లంకొండ రామజోగి గౌడ్, టిఎన్టి యుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి, పార్లమెంటు కార్యదర్శి పంట చిన్న కోటిరెడ్డి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్కే మస్తాన్, నాయకులు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్, కీసరి నాగయ్య ముదిరాజ్, కస్తాల కనక రత్నం, బానోతు నాగేశ్వరావు నాయ క్, మేకల రామారావు యాదవ్ బాలాజీ నాయక్, కొండలు, వీరభద్ర రావు, పోలగాని సురేష్ గౌడ్ ,తురక గోపి, గుండు వెంకటేశ్వర్లు గౌడ్, బాలయ్య, అమరయ్య, ధారగాని కాశయ్య గౌడ్, వల్లపు దాసు కోటయ్య గౌడ్, ఆవులపాటి శ్రీను, బత్తిని జానకి రాములు, కస్తాల మహేష్, అయిల వెంకన్న గౌడ్, దొంతగాని సోమయ్య, మేకల వెంకటేశ్వర్లు, దొంతగాని వెంకటేశ్వర్లు, కొమ్మగాని వెంకట్రావ మ్మ, కస్తూరి సంతోషమ్మ, అనూష, బానోతు సత్యవతి, తదితరులు పాల్గొ న్నారు

# పుట్టినరోజు పెళ్లిరోజులలో వాసవీ సేవా కార్యక్రమాలు

*నేరేడుచర్ల మే 15 ప్రభాతవార్త*

నేరేడుచర్ల వాసవీ వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో పెళ్లిరోజులు పుట్టినరోజు వేడుకలలో నిరుపేదలకు మందు వేసవిలో పెరుగన్నము, పులిహోర, మజ్జిగ, తాగునీరు, పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి, గురువారం స్థానిక ప్రధాన కూడలిలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రం వద్ద కీర్తిశేషులు తాళ్లూరి రాజ్యలక్ష్మి ్మ జ్ఞాపకార్థం ఆమె భర్త తాళ్లూరి వెంకటేశ్వర్లు, కుమారుడు తాళ్లూరి లక్ష్మీ ్మనారాయణ శ్రీదేవి దంపతులు వారి కుమారులు మోహన్ చందన్,



మని చందన్ లు వీరితోపాటు ప్రముఖ వ్యాపారవేత్త పోలిశెట్టి ఈశ్వరయ్య ధర్మపత్ని నిర్మల పుట్టినరోజు , వనితా క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి జన్మదినం సందర్భంగా సంయుక్తంగా పెరుగన్నం మజ్జిగ పులిహోర లు పంపిణీ చేసి పేదల బాటసారుల ఆకలి తీర్చారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఆరోగ్య శిబిరాల చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్తా లక్ష ్మణ్, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీ ్మనరసింహారావు, వాసవి క్లబ్ అధ్యక్షులు ఐతా కృష్ణ సుమంత్, సెక్రటరీ గరిణె వాసు, కోశాధికారి చెరుకు రాము, వనితా క్లబ్ సెక్రటరీ చెరుకు కవిత, మిర్యాల వరప్రసాద్, జూలూరు అశోక్, తాళ్లూరి శ్రీనివాస్, కట్టమూరు మధు, ఊటుకూరు నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, వెంకటేశ్వర్లు, గుంటూరు శ్రీనివాస్, గుండా సత్యనారాయణ, అనిల్ సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త:*

వేసవి కాలంలో వడదెబ్బ తగ లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి వేణుగోపాల్ నాయక్ అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్ లో 111 రైస్ మిల్లులో డ్రైవర్లు, కార్మికులను కలిసి వేసవి లో తీసుకోవాల్సి న జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలలో వేడి ఎక్కువగా ఉన్న కారణంగా సరియైన మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోక పోయిన అధిక శ్రమ వలన కలిగే అధిక వేడిని శరీరం తట్టుకోలేనప్పుడు వడదెబ్బ సంభవిస్తుందనీ



అన్నారు. వడదెబ్బను నివారించడానికి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని. అధిక వేడి వాతావరణానికి దూరంగా ఉండాలనీ, వడదెబ్బకు గురైనపుడు శరీరాన్ని వేగంగా చల్లబరిచే ప్రయత్నం చేయాలనీ అన్నారు. వడదెబ్బ నివారించ డానికి ఓ ఆర్ ఎస్ పౌడర్ లీటర్ నీళ్లలో కలిపి త్రాగాలన్నారు. ఈ వేసవిలో ఎండలో ఎక్కువగా తిరగరాదనీ అవరసమై బయటకు వెళ్ళవలిస్తే నెత్తికి గొడుగు లేదా టోపీ వంటివి రక్షణగా వాడాలన్నారు. అలాగే వేసవికాలంలో వదులైన నూలు దుస్తులు ధరించాలని అధిక శరీర ఉష్ణోగ్రత, తలనొప్పి, వికా రం, వాంతులను వడ దెబ్బ లక్షణాలు గా గుర్తించి వెంటనే సమీపంలో ఉన్న వైద్యున్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పద్మ, హెల్త్ అసిస్టెంట్స్ ఇందిరాల రామ కృష్ణ, లలిత, ఆశా కార్యకర్తలు సుశీల, జ్యోతి, హేమలత పాల్గొన్నారు.

# సంస్కృతి పేరుతో విదేశీయుల కాళ్ళు కడగడం సిగ్గుచేటు

**-బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి జగన్**

*నర్సంపేట, మే 15, ప్రభాతవార్త*

సంస్కృతి పేరుతో విదేశీయుల కాళ్ళు కడగడం సిగ్గుచేటు అని బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ అన్నారు. ది తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి జరిగిన ఘోరమైన అవమానం సిగ్గుచేటన్నారు. తెలంగాణ మహిళ లతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రపంచ అందగత్తెల పోటీదారుల కాళ్ళు కడిగించింద న్నారు. కొండా సురేఖ, సీతక్క స్థానిక మంత్రు లుగా ఉన్న ఓరుగల్లులో విదేశీ మహిళల కాళ్లు కడిగి తెలంగాణ పరువు కాంగ్రెస్ ప్రభుత్వం తీసిందన్నారు. ఆ తర్వాత టవల్స్ తో వారి కాళ్ళు తుడిపించిన వైనం. రాణి రుద్రమదేవి, సమ్మక్క సారక్కలు, చాకలి ఐలమ్మ లాంటి వీరవనితలు పుట్టిన నేల మా ఓరుగల్లు అన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం తెలంగాణ మహిళలతో పాటు, దేశంలోని మహిళ లోకాన్ని ప్రపంచం ముందు అవమానపరి చిందన్నారు. కాంగ్రెస్



ప్రభుత్వం రాష్ట్ర ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిందన్నారు. తెలంగాణ ఆడపడు చులతో మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడిగించడం తూవ్వాలతో తుడిపిం చడం అవ మానకరమైన దుర్మార్గ మైన అత్యం త హేయమైన చర్య, యావత్ తెలంగాణ మహిళా లోకానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే క్షమాపణలు చెప్పాల న్నారు. మహిళలను కోటీశ్వ రులను చేస్తామని తమ కాళ్ళ మీద తాము నిలబడేలా మహిళల ఆత్మగౌరవాన్ని పెంచు తామని గొప్పగా చెప్పే ప్రభుత్వం విదేశీయుల కాళ్ల కడిగించడం ద్వారా ఈ సమాజానికి ఏం సంకేతాలు ఇచ్చారన్నారు. దీనిని యావత్తు సమాజం ఖండిస్తుందన్నారు.

## నూతన వంగడాలతోనే అధిక దిగుబడులు

***దుగ్గొండి, మే 15, ప్రభాతవార్త:*** రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగబడులు వస్తాయని ఏడిఏ దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం రైతు వేదికలో డీలర్లతో సమావేశంలో మాట్లాడుతూ రైతులు విత్తనాలు విత్తే ముందు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు నాటే ముందు విత్తన శుద్ధి చేసి విత్తితే మంచి దిగుబడులు వస్తాయన్నారు. రైతులు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులు సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు.




## విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే ఆశయం

*మేళ్లచెరువు మే 15 ప్రభాతవార్త*



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన వేసవి శిక్షణ శిబిరంలో మరియు బడిబాట కార్యక్రమాల్లో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఆశయమని అన్నారు. అంగన్వాడి స్థాయి నుంచి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల వరకు ఎల్‌కెజి, 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు, తల్లిదం డ్రులకు డబ్బుతో పనిలేకుండా నాణ్యమైన విద్య అందిస్తున్నామని అన్నారు. ఉన్నతమైన, విద్యావంతులైన ఉపాధ్యాయులచే ఇంగ్లీష్ మీడియంతో సహా మంచి విద్యను బోధిస్తున్నామని, ఉచితంగా మధ్యాహ్న భోజనం, ఉ చిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, డ్రస్ కోడ్ దుస్తులు అందజేస్తున్నామని, విశాలమైన తరగతి గదులు, క్రీడా ప్రాంగణములు, క్రీడా పరికరాలు, స్వచ్ఛమైన మినరల్ వాటర్, త్రాగునీరుతోపాటు అనేక సౌకర్యాలను కల్పిస్తున్నామని అన్నారు. తల్లిదండ్రులంతా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం అంది స్తున్న అనేక రాయితీలను అనేక సదుపాయాలను ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని, అంగన్వాడి నుంచి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు ఒక్క రూపాయి కూడా ఖర్చులు లేకుండా మంచి చదువులను, మంచి సౌకర్యాలను అందజేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమాల్లో పొనగండ్ల నారపురెడ్డి, సత్యనారాయణ ప్రసాద్, నర్సి ంహారావు, రమేష్, ఉపేందర్, రషీద్, సునితకుమారి, శాంతి, శైలజ, రమాదేవి, శ్రీనివాసరావు, మోహన్‌లాల్, శ్రీమన్నారాయణతోపాటు ఉపాధ్యాయబృందం, స్కూల్ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## రోగులకు మజ్జిగ పంపిణీ



*హుజూర్‌నగర్‌టౌన్ మే 15 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో ఆధ్యాత్మిక గురువులు శ్రీగురు విశ్వస్ఫూర్తి వారి ఆశీస్సులతో స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులకు, వారికుటుంబ సభ్యులకు 1,000 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఆస్పత్రి సూపరిండెంట్ ఎం.ప్రవీణ్‌కు మార్ ప్రారంభించి మాట్లాడుతూ వేసవి కాల ంలో ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు రోగులకు, వారి సహాయకులకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్య క్రమంలో ట్రస్ట్ సభ్యులు జిఎం. నర్స య ్య, ఎస్. లింగస్వామి, ఎస్పాల్‌రెడ్డి, జి. శ్రీకాంత్, రమణ, కవిత, ర మ, సత్యవాణి, హర్షిత, రోగులు పాల్గొన్నారు.

## మా పొట్ట కొట్టొద్దు: ఆటో డ్రైవర్స్

*కాళేశ్వరం, మే 15, ప్రభాతవార్త*

కాళేశ్వరంలో ఈనెల 15 నుండి 26 వరకు అట్టహాసంగా జరుగుతున్న సరస్వతి పుష్కరాల మహోత్స వంలో కాళేశ్వరం గ్రామానికి చెందిన సుమారు 92 మంది ఆటో యూనియన్ సభ్యులు సరస్వతి పుష్కరాలకు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బస్టాండ్ వద్ద బైఠాయించి నిరసన తెలిపారు .గ్రామానికి చెందిన ఆటో యూనియన్ సభ్యులు12 రోజులు పా టు పుష్కరాలకు త్రివేణి సంఘమానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని సమాచారంతో సిఐ ఎస్ఐ లను ఆటో డ్రైవర్లు కలిసి ఆటోలు నడపడానికి ముందస్తుగా పర్మిషన్ తీసుకున్నారు తీరా సమయానికి వచ్చేసరికి పోలీసు లు ఆటోల ద్వారా భక్తులు వెళ్లకుండా నిలిపివేశారు. ఆగ్రహించిన ఆటో డ్రైవర్లు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆటోలు నడిపించాలని పోలీసులకు సూచించిన పోలీసులు పట్టించు కోకపోవడంపై నిరసన చేశారు. ఎస్పై పై అధికారులతో మాట్లాడి ఆటోలు నడిచేలా ప్రయత్నం చేస్తానని చెప్పడంతో డ్రైవర్లు నిరసన విరమించారు

## దారిని కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలని ధర్నా...



ఆలేరు మే 15 ప్రభాతవార్త

ఆలేరు మున్సిపాలిటీ బహదూర్ పేట గ్రామంలోని గ్రామంలోని బహదూర్ పెట్ నుంచి చిన్న కందుకూరు పోయే రోడ్డును ఆక్ర మించి రైతులను ప్రజలను ఇబ్బందూలకు గురి చేస్తున్న బర్మా మల్లయ్య బర్మా కిష్టయ్య కుటుంబ సభ్యులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా బహదూర్ పేట గ్రామ ప్రజలు నిర్వహించారు. ప్రజలు, రైతులు నడిచే దారిని అక్రమంగా ఆక్రమించి గత కొద్ది రోజులుగా ఇబ్బందులకు లకు గుర్తు చేస్తున్నారన్నారు. అట్టి వారిపై వెంటనే చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ అంజిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. అంతకుముందు ఆలేరు పోలీస్ స్టేషన్లో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు జంపాల దశరథ, వస్పరి స్వామి, వట్టి పల్లి సిద్దిమల్లయ్య, వట్టిపల్లి మొగిలి మల్లయ్య, కుండే సంపత్, జెట్ట బాలనర్సయ్య,రాయపురం నర్సింహులు, పల్లె మహేష్, దొంతుల సరేష్, క్నమ్మ పల్లి రాములు, వస్పరి బాలయ్య,కుండే బీరయ్య, రాజమల్లయ్య, జెట్ట వెంకటేష్, జంపాల అంజయ్య, రాయపురం శ్రీనివాస్, రాయపురం ఎల్లయ్య, క్నమ్మపల్లి శివ కుమార్, గజరాజు ప్రకాష్ ఉన్నారు




## మేధాశక్తి, ఏకాగ్రత, నైపుణ్యాల పెంపునకు శిబిరాలు

రాజాపేట మే 15 ప్రభాతవా ర్త

మేధాశక్తి, ఏకాగ్రత, నైపుణ్యాల పెంపు కోసం వేసవి శిబిరాలు ఎంతో దోహదపడతాయని రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్ అన్నారు. రాజపేట మండలంలో గురువారం మూడు ఉన్నత పాఠశాలలో వేసవి శిబిరాలు ప్రారంభమయ్యాయి. 15 రోజుల పాటు జరిగే ఆరు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక వేసవి శిబిరాలు రాజాపేట, రఘునాథపూర్, చల్లూరు ఉన్నత పాఠశాలలలో ఉల్లాసముగా ప్రారంభం అయ్యాయి. ఈ శిభిరాలలో యోగ, ధ్యానం, చెస్ ఆట, క్యారమ్ ఆట , మోటివేషన్ ఉపన్యాసాలు, నీతి కథలు, చిత్ర లేఖనం , బొమ్మల తయారీ విధానం మొదలగు వాటికి తర్ఫీదు ఇస్తారని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కార్యక్రమాలను ప్రారంభించి ఎంఈఓ చందా రమేష్ కోరారు. క్రమశిక్షణ తో జరిగే 15 రోజులు శిబిర నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని



ఎంఈఓ చెప్పారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కె. మనోజ్ కుమార్, బి. వసంత, సట్టు. జయంత, ఉపాధ్యాయులు పలుగుల రాజు , కీసరి రమేష్ , నరసింహాచారి, కృష్ణమూర్తి, నామదేవ్, ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు. రాజపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన శిబిరానికి ఉపాధ్యాయులందరూ దూరంగా ఉండడం చర్చనీయాంశమైంది. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జయంత గత విద్యా సంవత్సరం స్కూల్ ఫండ్స్ దుర్వినియోగం, బాసాని యాదగిరి డబ్బులు డ్రా చేయడం, ఇతర అంశాలపై అందరూ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లా విద్యాధికారి ఇలాగే నిరక్ష ్యల్లి వహిస్తే రాజపేట ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరే అవకాశాలు లేకుండా పోతాయి. విద్యార్థులు వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా ఉండేందుకు ప్రభుత్వము ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపును మండల విద్యాధికారి చందా రమేష్ గురువారము ప్రారంభించారు. అనంతరం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత అధ్యక్షతన నిర్వహించిన సమావేశం లో మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులలో మేధాశక్తి, ఏకాగ్రత, నైపుణ్యాలను పెంపొందించడానికి సమ్మర్ క్యాంపులు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు యోగ, సూర్య నమస్కారాలు, చెస్, క్యారమ్స్ లపై అవగాహన కల్పించారు. ఆ తర్వాత విద్యార్థులకు స్నాక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఏపిపిసి చైర్మన్ టి. రేణుక, పాఠశాల ఉపాధ్యాయుని

## ఆపరేషన్ విజయవంతంతో ఆర్మీకి కృతజ్ఞతలు

రాజాపేట మే 15 ప్రభాతవార్త

జమ్మూ కాశ్మీర్ లో పెహల్గాం పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా పూర్తి చేసిన ఆర్మీకి బీజేవైఎం నాయకులు బూరుగు శేఖర్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ ఎన్ డి ఏ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దశాబ్ద కాలం పరిపాలిస్తే దేశ రక్షణ వ్యవస్థ ఏ విధంగా అభివృద్ధి జరిగిందో ప్రపంచానికి తెలియజేయడం జరిగిందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ నాలుగ వ ప్లేస్ కు చేర్చిన ఘనత మోడీకి చెందుతుందని, దేశాన్ని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఇంకో 15 సంవత్సరాలు పరిపాలిస్తే భారత దేశం విశ్వ గురువుగా మారడం ఖాయమన్నారు. ఆపరేషన్ సింధూర్ కూడా వ్యతిరేకించే నాయకులు ఈ దేశంలో ఉండడం దేశ ప్రజల దౌర్భాగ్యం అన్నారు.

## స్వప్న కు నివాళులు అర్పించిన రాజగోపాల్‌రెడ్డి, ఐలయ్య

రాజాపేట, మే 15 ప్రభాతవార్త



రాజాపేట మండలం బసంతాపురం గ్రామానికి చెందిన కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర అధ్యక్షులు మెండు భాస్కర్ రెడ్డి భార్య స్వప్న ఇటీవల మృతి చెందగా గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లు స్వప్న చిత్రపటానికి పూలమాలలు వేశారు. నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందం సంజీవరెడ్డి, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఆలేరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఇంజ నరేష్, బల్ల గణేష్, పోట్నక్ ప్రమోద్ కుమార్, సుడుగు శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, భరత్ గౌడ్, పోతాంశెట్టి వెంకటేశ్వర్లు, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాలపు వనజ రామ్ రెడ్డి, రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. గంటకు పైగా కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కుటుంబంతో మెండు భాస్కర్ రెడ్డి కుటుంబానికి ఉన్న సన్నిహిత్యంపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడారు. భాస్కర్ రెడ్డి స్వప్న ల వివాహానికి హాజరైన విషయాన్ని, వారి కుమారుడు ప్రతీక్ రెడ్డి మొదటి జన్మదిన వేడుకలలో పాల్గొన్న విషయాన్ని రాజగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## ఏఈఓ పై సస్పెన్షన్ ఎత్తివేయకపోతే ధర్నా చేస్తాం

రాజాపేట మే 15 ప్రభాతవార్త

రైతుల కోసం వృత్తిని ఆదర్శంగా నిర్వహిస్తున్న ఏఈఓ ప్రణీత ను అకారణంగా సస్పెండ్ చేయడం సబబు కాదని, వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయకపోతే ధర్నా నిర్వహించి న్యాయం జరిగే వరకూ పోరాటం చేయనున్నట్లు దూది వెంకటాపురం రైతులు ముక్తకంఠంతో హెచ్చరించారు. ఇటీవల దూది వెంకటాపురం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి ఏఈఓ ను అకారణంగా సస్పెండ్ చేశారని ఆగ్రహిస్తూ గురువారం కలెక్టర్ కు లిఖితపూర్వకంగా వాస్తవాలను వివరిస్తూ మీడియాతో మాట్లాడారు. రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రం లో జరిగిన



సంఘటనపై ఏఈఓ ను సస్పెండ్ చేయడం దారుణమని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. దళారులను గుర్తించి రైతులకు మేలు చేస్తున్న ఏ ఈ ఓ ను సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. వ్యాపారస్తుల ధాన్యం కుప్పలను గుర్తించిన ఏఈఓ పక్కకు పెట్టించారని ప్రత్యేక సాక్షులు రైతులు చెబుతున్నారు. అట్టి దాన్యం కుప్పలకు గన్ని సంచులు ఇవ్వడం కానీ, తేమశాతం కొలవడం కానీ ఎలాంటివీ ఏఈఓ చేయలేదని రైతులు వివరించారు. వెంటనే డ్యూటీ కల్పించాలని రైతులను కోరారు. ఆర్ డి ఓ వెంటనే విచారణ చేసి ఏ ఈ ఓ సస్పెన్సన్ ఎత్తివేయాలని కోరారు. విధులను చక్కగా నిర్వర్తిస్తూ రైతులకు మేలు చేస్తున్న ఏఈఓ సస్పెన్షన్ నిజాయితీ ఉద్యోగులకు అవమానమని రైతుల హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు లికిత పూర్వక పత్రాన్ని అందించారు. అవసరమైతే ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు వచ్చి ఆర్డిఓ విచారణ జరపాలని రైతులు డిమాండ్ చేశారు.

## కార్మిక సమ్మెను విజయవంతం చేయాలి

ఆలేరు, మే 15 ప్రభాతవార్త



ఈనెల 20వ తేదీన జరగబోయే భారత దేశ వ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని ఐఎన్టియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని కార్మికుల హక్కులను హరించి కార్పోరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం ఎన్డీఏ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. సార్వత్రిక సమ్మెలో సంఘటిత అసంకటిత కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, ఐ ఎన్ టీ యూ సీ జిల్లా అధ్యక్షుడు సుంకు.సతీష్ రెడ్డి, దూడల రాజశేఖర్, కొరుటూరు సిద్ధులు, భవన నిర్మాణ సంఘ నాయకులు, ఆలేటి. వెంకటేష్, మున్సిపల్ విభాగం నాయకులు సిహెచ్ యాదగిరి, మల్లేష్,. జెమ్మయ్యా,. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాల పెంపు కోసం వేసవి శిబిరాలు

తుర్కపల్లి ,మే 15 ప్రభాతవార్త

నైపుణ్యాల పెంపు కోసం వేసవి శిబిరాలు ఉపయోగపడతాయని ఎంఈఓ మాలతి అన్నారు. గురువారం మాదాపురం, తుర్కపల్లి, వీరా ఒడ్డిపల్లి, దత్తాయపల్లి గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిబిరాలను ప్రారంభించారు.15 రోజులపాటు శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులు ప్రత్యేక వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ శిబిరాల్లో యోగా, ధ్యానం, చెస్, క్యారం, మోటివేషన్, ఉపన్యాసాలు, నీతి కథలు, చిత్రలేఖనం, బొమ్మల తయారీ విధానం మొదలగు వాటికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.



ఉదయం 8 నుండి 11 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు విద్యార్థులకు స్నాక్స్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, బండారి సత్యం, స్వరూపారాణి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## పుష్కరాలకు వచ్చే భక్తులకు ఉచిత అన్నదానం

భూపాలపల్లి, మే 15, ప్రభాతవార్త

కమలాపూర్ క్రాస్ రోడ్డులో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమ ము ను గురువారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. సోలీస్ ఐకేర్ హాస్పిటల్ హైదరాబాద్ ,దాతల సహకారంతో ఉచిత అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు. గురువారం నుండి 26వ తేదీ వరకు ఉచిత అన్నదానం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిరోజూ రెండు వేల మందికి సరిపడా భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ప్రకటించారు. కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు వచ్చిపోయే భక్తులు కమలాపూర్ క్రాస్ రోడ్డు దగ్గర ఆగి భోజనం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతీరోజూ రెండు, మూడు రకాల కర్రీస్, ఒక వడతో పాటు మజ్జిగతో కూడిన భోజనాన్ని అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు ఎమ్మెల్యే దాతలను అభినందించారు. అనంతరం అక్కడున్న ఎమ్మెల్యే తో పాటు అధికారులు, భక్తులు మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది.

# తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వంగుర్తించాలి

తుంగతుర్తి. మే 15. ప్రభాతవార్తతెలంగాణ

ఉద్యమకారులను గుర్తించడానికి రాష్ట్రప్రభుత్వం వెంటనే కమిటీ వేయాలని తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల పరిధిలోని కర్విరాల కొత్తగూడెం వద్ద మారోజు వీరన్న స్థూపం వద్ద నుంచి గన్ పార్క్ వరకు తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సామ అంజిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ఝార్ఖండ్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించిన విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా గుర్తించి పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టాలని, హెల్త్ కార్డులు అందజేసి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వానికి అందాల పోటీ మీద ఉన్న మక్కువ తెలంగాణ ఉద్యమకారులపై ఎందుకు లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో మ్యేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ



ఉద్యమకారులు దుగ్యాల రవీందర్ రావు, ఎనగందుల సంజీవ, జానీ, వెంకన్న, మహమ్మద్ రెహ్మాన్ అలీ, చాంద్ పాషా, కృష్ణమూర్తి, యాకయ్య, అశోక్, సాయి గౌడ్, పాక సోమయ్య, రాములు, పూసపెల్లి బిక్షం, సిద్దారెడ్డి, మట్టపల్లి లింగయ్య, గద్దం యాదగిరి, హేమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన కాంటాలు పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నూతనకల్..మే15 ప్రభాతవార్త ..

ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గల ధాన్యాన్ని త్వరితగతన కాంటాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్ర పహడ్ గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు.ఈ సందర్బంగా వారు ఇప్పటివరకు జరిగిన దాన్యం కాంటాల వివరాలను పరిశీలించి నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఐకెపి కేంద్రంలో గల ధాన్యపు రాశులను ఎన్ని ఉన్నాయి ఇంకా ఎంత ధాన్యం కాంటాలు వేయడానికి ఉన్నదనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.సుమారుగా 30 వేల క్వింటాల ధాన్యము ఉన్నదని ఏపిఎం చెప్పగా వారు లారీ అన్లోడ్ వివరాలను గురించి హుజూర్నగర్ ఆర్ ఐ (ప్రోక్యుర్మెంట్) తో మాట్లాడి వెంట వెంటనే దిగుమతి చేయాలని సూచించడంతో పాటు లారీలను వెంట వెంటనే పంపించాలని ఇదివరకు కేటాయించిన లారీలతో పాటు అదనంగా 10 లారీలను పంపించాలని డిఎం (సివిల్ సప్లై) అధికారితో మాట్లాడి అదనపు లారీలను పంపించాలని ఆదేశించారు.ఈనెల 20వ తారీకు వరకు సాధ్యమైనంతవరకు కాంటాలను పూర్తి చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో , తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత,ఏవో మురళి బాబు, ఏపిఎం రమణకర్, సీసీలు, క్యాబ్ ఆపరేటర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మారోజు వీరన్న 26 వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

తుంగతుర్తి. మే 15. ప్రభాతవార్త ..



కరివిరాల కొత్తగూడెం గ్రామంలో నిర్వహించే కామ్రేడ్ మారోజు వీరన్న 26 వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని సిపియు ఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ధైద వెంకన్న పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని మారోజు వీరన్న స్వస్థలం కొత్తగూడెం గ్రామంలో ఆయన స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తుల చేతుల మీదుగా కామ్రేడ్ మారోజు వీరన్న వర్ధంతి కరపత్రాన్ని ఆవిష్కరణ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా రాష్ట్ర కార్యదర్శి ధైద వెంకన్న మాట్లాడుతూ...ఇండియా విప్లవోద్యమ రథసారథి కుల వర్గ జమిలి పోరాట సృష్టికర్త సిపియుఎస్ఐ పార్టీ స్థాపకుడు మలిదశ తెలంగాణ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ మారోజు వీరన్న 26వ వర్ధంతిని రెండు తెలుగు రాష్ట్రాలలో 145 మంది అమరుల వారసత్వంలో భాగంగా వాళ్ళ పోరాట స్ఫూర్తిని మదిలో నింపుకొని మా వాడలో మా రాజ్యం లక్ష్య సాధనలో భాగంగా అన్ని జిల్లాలలో గ్రామ గ్రామాలలో ఈనెల 16 నుండి మే 31 వరకు అమరవీరుల వర్ధంతి సభలు బహిరంగ సభలు ఘనంగా జరుపుకోవాలని కోరారు. విప్లవ ద్రోహి సిద్దేశ్వర్ కామ్రేడ్ మారోజు వీరన్న స్థూపాన్ని తాకడానికి వీల్లేదని మండిపడ్డారు.100 సంవత్సరాల కమ్యూనిస్టు విప్లవ ఉద్యమాలకు జేజేలు పలుకుతూ ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ ఇండియాలో తిష్ట వేసి నిచ్చెనమెట్ల హెచ్చుతగ్గులు వ్యవస్థ నిర్మాణమై ప్రజలను నిట్ట నిలువున కులాలుగా చీల్చి అగ్రకుల బ్రాహ్మణీయ అణిచివేత దోపిడి కొనసాగిస్తున్న తీరును మనము చూస్తున్నామని అన్నారు.. కులాలు, జాతులు, తెగల మత మైనార్టీల స్త్రీల వారి కుల జనాభా దామాషా ప్రకారం మేమెంత మందిమో మాకంత వాటా అదే సామాజిక సమానత్వ బాటని చాటి చెప్పిన గొప్ప మహనీయుడు కామ్రేడ్ మారోజు వీరన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సి పి యూ ఎస్ ఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మట్టపల్లి లింగయ్య,జిల్లా కమిటీ సభ్యులు మట్టపల్లి యాదయ్య, కొండ శ్రీను,తెలంగాణ ఉద్యమకారుల సిపియుఎస్ఐ పార్టీ సానుభూతిపరులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ కమిటీ ఎన్నిక

తుంగతుర్తి. మే 15. ప్రభాతవార్త ..



పరిధిలోని వెంపటి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా మాదరబోయిన రవి, ఉపాధ్యక్షుడిగా పుల్లూరి రమేష్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల మహేష్, కోశాధికారిగా ఐతరాజు అంజయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, యువజన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సగ్గం నర్సయ్య, దాయం సోమిరెడ్డి, అబ్బగాని సత్యనారాయణ గౌడ్, కొండ వెంకన్న, సూదగాని రాజయ్య, జెట్టి సోమయ్య, భాషబోయిన వెంకన్న, కొండ నర్సయ్య, దేవరపు నాగరాజు, దేవరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో వ్యవసాయ కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

సూర్యాపేట టౌన్, మే 15,

ప్రభాతవార్త:ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున వ్యవసాయ కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి,డాక్టర్. జే. రమ్య తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబేద్కర్ నగర్ ఆధ్వర్యంలో కార్మికులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వడ దెబ్బ తగలకుండా తరుచూగా మంచినీళ్లు, నిమ్మరసం, పండ్లరసాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజాద్ అలీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడుతున్న అన్నదాత

తుంగతుర్తి. మే 15. ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలంలో తీసుకున్న ప్రతి నిర్ణయం తెలంగాణ రైతులకు శాపాలుగా మారాయని బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు గురువారం మండల కేంద్రంలోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వి లేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు రైతుబంధు రాకపోవడం. సకాలంలో రుణమాఫీ కాకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గిట్టుబాటు ధర లేక రైతులు ఐకెపి సెంటర్లలో ధాన్యం పోసి అకాల వర్షాలకు తడిసి ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే లేడని వానాకాలం పంట సీజన్ ఇంకో వారం రోజుల్లో రాబోతున్న కళ్ళల్లో పోసిన ధాన్యం సగానికి పైగా ధాన్యం కాంటాలు కా కళ్ళలోనే ఉన్నాయని అన్నారు. ఎప్పటి వరకు అయితాయో కూడా చెప్పే నాథుడే లేడని మిల్లర్లు ఇష్టానుసారంగా కిలోల కొద్ది కటింగ్ పెట్టి రైతులను నానా ఇబ్బందులు పెట్టిన పట్టించుకునే నాధుడే లేడని దుయ్యబట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో కొంతమంది రైతులు కల్లాల వద్ద చనిపోతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని అన్నారు. ప్రతిపక్ష నాయకులు అడిగితే వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు ఇలాంటి ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పి బి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపగాని శ్రీనివాస్ బొంకూరి మధు తదితరులు పాల్గొన్నారు

## పార్కింగ్ చేసే కార్లలో పిల్లలు ఎక్కకుండా చూడాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



కాలంలో పార్క్ చేసిన వాహనాల్లోకి అనుకోకుండా వెళ్ళిన పిల్లలు తీవ్రమైన వేడిమి వల్ల ఊపిరాడక మృతి చెందుతున్న సంఘటనలు చాలా చోట్ల ఇటీవల నమోదైనాయి. ఈ నేపథ్యంలో ఇటువంటి సంఘటనలు జరగక ుండా ఉండడానికి ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పి నరసింహ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి పలు సూచనలు చేశారు.జాగ్రత్తలు పాటిస్తే ఇలాంటి ఘటనలు జరగకుండా విలువైన చిన్నారుల ప్రాణాలను రక్షి ంచగలం అని ఎస్పి అన్నారు. వాహనాన్ని లాక్ చేయకముందు వాహనంలో ఎవరైనా ఉన్నారా అని పూర్తిగా తనిఖీ చేసుకోవాలి అన్నారు. ముందు, వెనుక సీట్లను గమనించి పరిశీలించుకోవాలి అన్నారు.పార్క్ చేసే వాహనంలో లేదా వాహనం చుట్టుపక్కల పిల్లలను ఒంటరిగా వదిలివెళ్ళ కూడదని అన్నారు.వాహన తాళాలను పిల్లలకు అందుబాటులో ఉంచకూడదు అన్నారు.అనుకోకుండా వాహనంలోకి వెళ్లి చిక్కుకుపోయే ప్రమాదం గమనించాలన్నారు.వాహనాలు ఆడుకునే ప్రదేశాలు కాదని పిల్లలకు స్పష్టంగా అర్థమయ్యేలా తెలియజేయాలి అన్నారు. వాహనాల్లో ఒంటరిగా ప్రవేశించరాదని వారికి అర్థమయ్యేలా వివరించి చెప్పాలి అన్నారు.రియర్ సీట్ రిమైండర్ చైల్డ్ డిటెక్షన్ అలర్ట్ వంటి భద్రతా పరికరాలను వాహనాల్లో అమర్చాలని అన్నారు.వాహనాల విండోలకు బ్లాక్ ఫిల్ములు లేదా అధిక టింటింగ్ ఉపయోగించ రాదని,వాహనంలో ఎవరైనా ఉంటే గుర్తించలేని ప్రమాదం ఉందన్నారు.వాహనం వాడకంలో లేకపోయినప్పటికీ డోర్లు, విండోలను పూర్తిగా మూసి లాక్ చేయాలి అన్నారు.పిల్లలు కనిపించకుండా పోతే, వాహనాల్లో, సమీప వాహనాల్లో పరిశీలించాలని అన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నూతనకల్... మే 15 ప్రభాతవార్త...

మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన పిట్టల సూర్య కుమార్ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు గురువారం పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆర్థిక సహాయంగా ఒక క్వింటా బియ్యాన్ని ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో కొచ్చర్ల బాబు తూముల వెంకటేశ్వరరావు సంద జ్యోతి సోము బిక్షం భయ్యా సోమల్లు కట్ట దేవేందర్ లింగయ్య మల్లయ్య ప్రవీణ్ కృష్ణ వెంకన్న పెట్టల రాములు తదితరులు పాల్గొన్నారు

# వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎఎంసి ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య

*చౌటుప్పల్, మే 15 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని అర్హలు కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తారని, విశాలమైన ఆట స్థలం, మౌళిక సదుపాయాలు కలిగిన ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అభిస్తుందన్నారు. ప్రధానోపాధ్యాయులు డి.భార్గవి అధ్యక్షతన జరిగిన



కార్యక్రమంలో ఎంఈఓ గురువారావు, ఎపిపిసి ఛైర్మన్ ఊదరి పద్మ, ఉపాధ్యాయులు డి.వెంకటేశ్వరరావు, ఎ.లింగయ్య, ఎం.రమాదేవి, కె.శోభారాణి, జి.శ్రీనివాస్, జి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*ఆత్మకూరు(ఎం) మే 15 ప్రభాతవార్త:*



మండలంలోని రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన సుదగాని ఎల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.5,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సుదగాని లింగయ్య, మల్లెల పర్వతాలు, మెరుగు అంజయ్య, బండి నరేష్, దుంప పరశురాములు, బూడిద మహేష్, తాళ్లపల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శోభయాత్ర

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

ఈనెల 18 నుండి 22 వరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్ లో గల శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో జరుగు శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాల లో భాగంగా గురువారం హనుమాన్ దీక్ష భక్త బృందం, హనుమాన్ చాలీసా పారాయణ భక్త బృందం చే శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన రథంపై ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసి దేవాలయం నుండి సూర్యాపేట పట్టణ పురవీధుల గుండా శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. మహిళా కోలాట బృందాలచే ఈ శోభాయాత్రను ఘనంగా నిర్వహించగా భక్తులు స్వామివారిని దర్శించుకుని నీళ్లు ఆరబోసి హారతులు పట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మందిర అర్చకులు ధరూరి శ్రీ రామానుజ చార్యులు ధరూరి శ్రీధర ఆచార్యులు, భక్తులు పబ్బా ప్రకాశరావు, గోపారపు రాజు, పబ్బా రామ మూర్తి,కొత్త వెంకటేశ్వర్లు, తన్నీరు వాసుదేవ్, తోట లచ్చయ్య, కొత్త రజని, కుక్కడపు కృష్ణమూర్తి, కే . దేవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

*ఆత్మకూరు(ఎం) మే 15 ప్రభాతవార్త:*



రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ వి లావణ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 08 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారానికై ప్రభుత్వం భూభారత చట్టాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సఫియోద్దీన్, ఆర్ ఐ మల్లికార్జునరావు, పాండు, సర్వేర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడా సామాగ్రి పంపిణీ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*




సూర్యాపేట జిల్లా కేంద్రం 60 ఫీట్ రోడ్లోని త్రివేణి స్కూల్లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరానికి రెండున్నర లక్షల విలువ చేసే క్రికెట్ మ్యాట్, కిట్టులు, కసరత్తు సామాగ్రి తో కూడిన వివిధ ఆట వస్తువులను నల్లగొండ జిల్లా కార్యదర్శి అమీన్ బాబా ఎ.ఎస్. పి మేకల నాగేశ్వర రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎ ఎస్పీ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని మంచి క్రీడాకారులుగా తయారు కావాలని జిల్లా జిల్లాకు మంచి పేరు తేవాలని రాష్ట్ర స్థాయిలో జాతీయస్థాయిలో క్రీడాకారులు ఎదగాలని విద్యార్థులను కోరారు. నల్లగొండ జిల్లా హెచ్ సి ఏ కార్యదర్శి అమీనుద్దీన్ మాట్లాడుతూ క్రీడాభిమానులకు ఇదొక మంచి అవకాశమని దీనినివినియోగించుకొని జిల్లా స్థాయిలో జరిగే హెచ్సీఏ సెలక్షన్లకు తయారు కావాలని కోరారు.కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కోచ్ షఫీ ఉద్దీన్, సూర్యాపేట హెచ్సీఏ జిల్లా కోచ్ షేక్ ఉస్మద్, ట్రస్మా కార్యదర్శి సంతోష్ కుమార్, సాయి క్రాంతి, టీచర్ జిల్లేపల్లి జానయ్య పాల్గొన్నారు




## అధికారుల సూచన మేరకు వ్యవసాయ సాగు లాభదాయకం

*సంస్థాన్‌నారాయణపురం, మే 15 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల ప్రోగ్రాంను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు డా॥సుజాత, డా॥వాణిశ్రీలు వ్యవసాయ సాగు, తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, సేంద్రీయ ఎరువుల వాడకం, భూసార పరిరక్షణ, సాగునీటి ఆదా చేసే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనల మేరకు వ్యవసాయ సాగు చేయడం లాభదాయకమన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారిణి కె.వర్షిత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ దోడ యాదిరెడ్డి, వైస్ ఛైర్మన్ చెన్నోజు బ్రహ్మాచారి, విస్తరణ అధికారులు శశిబిందు, సైదులు, అనురాధ, నవ్య, గుజ్జ పిఎసిఎస్ డైరెక్టర్ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడమే లక్ష్యం

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



పేదలకు సేవ చేయడమే లక్ష ్యంగా పనిచేస్తున్నామని వాసవి క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమళ్ళ కృష్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద వాసవి యూత్ క్లబ్, వాసవి క్లబ్,భానుపురి సేవ సమితి ఆధ్వర్యంలో ఉగాది పండుగ నుండి 104 రోజుల పాటు జరిగే అన్నదానం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పట్టణానికి వచ్చే పేదల కోసం వారి ఆకలిని దహర్తిని తీర్చడం కోసం ఏర్పాటుచేసిన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రతిరోజు 1500 మందికి మజ్జిగ,600 మందికి అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్,వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ,శ్రీరంగం రాము, జెడ్ సి యామా సంతోష్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, గుమ్మడవెల్లి కృష్ణమూర్తి మైలారపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ డబ్ల్యూ ఎఫ్ 4 వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

*15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:వచ్చే నెల జూన్ 21, 22 తేదీల్లో ఖమ్మంలో జరిగే ఎస్ డబ్ల్యూ ఎఫ్ 4 వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయడానికి టిజిఎస్ ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర, జోనల్, రీజినల్, డివిజనల్, డిపో నాయకులు సిద్ధంగా ఉండాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలలోని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మికులను అధిక సంఖ్యలో తీసుకొని వచ్చి మహాసభను విజయవంతం చేయడానికి ఇప్పటినుండే సమాయత్తం చేయాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ఎస్. రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది

.సూర్యాపేట టౌన్, మే 15, ప్రభాతవార్త:



కార్యకర్తల కోసం త్యాగాలు చేసిన కుటుంబం రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబమని మహబూబాద్ ఎమ్మెల్యే, సూర్యాపేట నియోజకవర్గ పరిశీలకులు భూక్యా మురళి నాయక్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి,సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న అధ్యక్షతన సూర్యాపేట,చివ్వేంల మండల కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కార్యకర్తలందరి కుటుంబాల్లో పేరు ప్రఖ్యాతలుగాంచిన దామోదర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడం కొరకె అధిష్టానం ఈ సమావేశం నిర్వహించాలని ఆదేశాలిచ్చారన్నారు. మండల, గ్రామ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పోటీలో నిలబడాలని అనుకునే కార్యకర్తలు అప్లికేషన్ ఫారం పూర్తి చేసి అందజేయాలన్నారు.నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టిన ఈరోజు వరకు కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని నిలబడ్డ కార్యకర్తలకు అధిష్టానం పదవులు ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడానికె విస్తృతస్థాయి సమావేశం నిర్వహించామన్నారు.1984 నుండి రాజకీయంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఉన్నారని వారి గురించి మాట్లాడే స్థాయి నాది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి చకలం రాజేశ్వరరావు, మార్కెట్ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, కోతి గోపాల్ రెడ్డి, ఎలిమినేటి అభినయ్, తిరుమల ప్రగడ అనురాధ, చింతమల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడమే లక్ష్యం



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

పేదలకు సేవ చేయడమే లక్ష యంగా పనిచేస్తున్నామని వాసవి క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమళ్ళ కృష్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద వాసవి యూత్ క్లబ్, వాసవి క్లబ్,భానుపురి సేవ సమితి ఆధ్వర్యంలో ఉగాది పండుగ నుండి 104 రోజుల పాటు జరిగే అన్నదానం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పట్టణానికి వచ్చే పేదల కోసం వారి ఆకలిని దహర్తిని తీర్చడం కోసం ఏర్పాటుచేసిన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రతిరోజు 1500 మందికి మజ్జిగ,600 మందికి అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్,వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ,శ్రీరంగం రాము, జెడ్ సి యామా సంతోష్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, గుమ్మడవెల్లి కృష్ణమూర్తి మైలారపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో వ్యవసాయ కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

సూర్యాపేట టౌన్, మే 15, ప్రభాతవార్త:



ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున వ్యవసాయ కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి,డాక్టర్. జే. రమ్య తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబెడ్కర్ నగర్ ఆధ్వర్యంలో కార్మికులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వడ దెబ్బ తగలకుండా తరుచుగా మంచినీళ్లు, నిమ్మరసం, పండ్లరసాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజాద్ అలీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అ“పూర్వ“ సమ్మేళనం

త్రిపురారం. ప్రభాతవార్త:



అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ రెండు దశాబ్దాల క్రితం విడిపోయిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. 200420 05 విద్యా సంవత్సరంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థిని, విద్యార్థులు “గెట్ టు గెదర్ “ కార్యక్రమాన్ని నిర్వహించి నాటి తీపి జ్ఞాపకాలను నెరవేసుకుంటూ విద్యార్థి దశలో తాము చేసిన అల్లరితోపాటు, ఉపాధ్యాయులు నేర్పిన పాఠాలు తమ జీవితానికి గొప్ప గుణపాఠం గా ఉపయోగపడ్డాయని, దీంతో సమాజంలో గౌరవప్రదమైన ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపేందుకు దోహద పడ్డాయని పలువురు గుర్తు చేసుకున్నారు. ఆనాటి గురువులు వెంకట్ రెడ్డి, భూపాల్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఎల్ డి సి వెంకట్ రెడ్డి తదితరులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆటపాటలతో నాటి మధుర స్మృతు లను నెరవేసుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు తరచూ జరుపుకోవాలని దీంతో ఆపదలో ఉన్న సహ చర మిత్ర బృందానికి తమ వంతు సహకారం అందించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

## గోవర్ధన్ కుంటుంబానికి సిపిఎం నాయకుల ఆర్థిక సహకారం

రామన్నపేట, మే15 ప్రభాతవార్త

సిరిపురం గ్రామానికి చెందిన ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు, మాజీ విద్యా కమిటీ ఛైర్మెన్ తుంగ గోవర్ధన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాగా వారి కుటుంబానికి సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో 33500/రూ. ఆర్థిక సహకారం రైతు సంఘ జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి చేతుల మీదుగా గురువారం వారి కూతుళ్ళకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అందరితో కలివిడిగా ఉండి సేవా గుణం కలిగిన గోవర్ధన్ మృతి వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు.సిపిఎం కార్యకర్తల ఆర్థిక సహకారంతో కుటుంబానికి అందించినట్లు, గోవర్ధన్ కుంటుంబానికి సిపిఎం ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, రాపోలు ప్రభాకర్,నాయకులు అంబటి సురేందర్ రెడ్డి,భారత మృత్యుంజయ, కునూరు వెంకటేశం,దోమలపల్లి నర్సింహా, సిల్వేరు సత్తయ్య,గాదె కృష్ణ, ఏళ్ల సంతోష్ రెడ్డి,గుంజె సైదులు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వాసికి డాక్టరేట్

**డా. ప్రశాంత్ మంత్రమూర్తి అనురాగ్ యూనివర్శిటీ నుండి పీహెచ్‌డీ పురస్కారం**

సూర్యాపేట టౌన్, మే 15, ప్రభాతవార్త:



సూర్యాపేట పట్టణ వాసి డా. ప్రశాంత్ మంత్రమూర్తికి అనురాగ్ యూనివర్సిటీ, హైదరాబాదు వారు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) డిగ్రీ ప్రదానం చేసినట్లు తల్లిదండ్రులు లక్ష్మణ శర్మ, జయలక్షి మ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ డా. ప్రశాంత్ మానవీయ శాస్త్ర విభా గంలోని డా. వీ. శ్రీనివాసరావు పర్య వేక్షణలో తన పరిశోధనను విజయ వంతంగా పూర్తి చేశారని తెలిపారు. ఆయన పరిశోధన శీర్షిక “చూసుకొనగల పరగమనం / సంకోచమునకు లోనైన పరగమ్యమైన షీట్ పైన నానో ద్రవాల యొక్క మాగ్నెటో హైడ్రోడైనమిక్ ) సరిహద్దు పొర ప్రవాహం యొక్క అధ్యయనం – గణితీయ సాంకేతిక విధానం ద్వారా” అనే ఇతివృత్తం ఆధారంగా ఉంది. ఇది ద్రవ గతిశాస్త్రం మరియు కంప్యూటేషనల్ హీట్ ట్రాన్స్ఫర్ రంగాల్లో వినూత్నంగా సహకరిస్తుంది.ఈ పరిశోధనలో నానో ద్రవాల ఎమ్ హెచ్ డి ప్రవాహ లక్షణాలను విశ్లేషిస్తూ, పరిశ్రమలు మరియు ఇంజినీరింగ్ అనువర్తనాలకు సంబంధిత సంక్లిష్ట సరిహద్దు సమస్యలను పరిష్కరించేందుకు ఆధునిక సంఖ్యానితీ పద్ధతులను ఉపయోగించారు.ప్రస్తుతం డా. ప్రశాంత్ ఉప్పల్‌లోని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. వారి కృషి వినూత్న పరిశోధనా దృక్పథం శాస్త్రీయ వర్గాలలో మంచి పేరు తెచ్చిపెట్టింది. భవిష్యత్తులో ఇంకా ఎక్కువగా ఉష్ణ ద్రవ గతిశాస్త్రంలో శాస్త్రీయ అభివృద్ధికి తన సేవలు అందించాలనే ఆశయంతో ఉన్నారు. ప్రశాంత్ కు కుటుంబ సభ్యులు బంధువులు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణలోటిడిపిని బలోపేతం చేయాలి

తుంగతుర్తి . మే 15. ( ప్రభాతవార్త:



తెలంగాణరాష్ట్రంలో టిడిపిని బలోపేతం చేయాలని భువనగిరి పార్లమెంటరీ అడహక్ కమిటీ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు నక్కరాం భనేశ్ . తుంగతుర్తి టిడిపినియోజకవర్గ ఇన్చార్జి ఆకారపు రమేష్ లు అన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు టిడిపి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో, 15 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసుగు చెందారని అన్నారు. ప్రజలు టిడిపి పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలని అనుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కూరం లింగయ్య ,నూతి సత్యనారాయణ ,పులుసు శేఖర్, రాములు ,చంద్రయ్య యాదవ్ ,లింగరాజు ,వెంకటేశ్వర్లు ,నరేష్ ,మహేష్ ,వీరస్వామి ,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో మొక్కలు ఎండిపోకుండా చూడాలి

తుంగతుర్తి . మే 15. ( ప్రభాతవార్త:

మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీరందించాలని జడ్పీ సీఈవో , డిఆర్ డి ఎ పి డి అప్పారావు నిర్వాహకులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని నర్సరీని సందర్శించి మాట్లాడారు. జిల్లాలో 475 నర్సరీ లలో 48 లక్షల మొక్కలు పెంచుతున్నామని అన్నారుమొలకలు రాని బ్యాగ్‌లలో మళ్లీ గింజలు నాటాలని, ఎదుగుతున్న మొక్కలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రతిరోజు గడ్డిని తొలగించాలని, వేసవికాలం దృష్ట్యా ఉదయం, సాయంత్రం మొక్కలకు నీరు పోయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి వెంట వెంటనే కేటాయించిన మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దన్నారు. వారి వెంట ఎంపీడీవో శేషు కుమార్, ఎంపీపీ సందీప్, ఏపీవో కృష్ణ, ఏపీఎం కొమ్ము రాంబాబు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్**

*మిర్యాలగూడ, మే 15 ప్రభాతవార్త*

ప్రజలు తమ సమస్యలను తెలియజేసేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగకుండానేరుగా అధికారులు ప్రజల వద్దకు వచ్చి ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండల పరిధిలో గల వాడపల్లి గ్రామంలో నెలకొన్న తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సమస్యలపైగురువారం అయన ప్రజల సమక్షంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం, విద్యుత్శాఖ, సిమెంట్ పరిశ్రమలయాజమాన్యంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వాడపల్లి గ్రామంతో పాటుపరిసర ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రత్యేకమైన పైప్లైన్, మోటర్లు ఏర్పాటుచేసి తాగు నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. అదే విధంగా విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు సంబంధితఅధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక శివాలయం లక్ష్మి నర్సింహ్మాస్వామి దేవాలయాల



పరిసరాలతో పాటుగంగమ్మ తల్లి దేవాలయంలో పారిశుద్ధ్య పనులు చేపట్టి గుంతలు లేకుండా మట్టిపోయించి లెవెల్ చేయించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తాము ముందుంటామని, అందులో భాగంగానే నేరుగా ఎమ్మెల్యే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్అర్ బ్రదర్స్ తదితదితరులు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**ఎస్పీ శరత్చంద్ర పవర్**

**గ్రామ పోలీసు అధికారులు సేవలు సద్వినియోగం చేసుకోవాలి**

*హాలియా, ప్రభాతవార్త, మే 15:*



గ్రామాల్లో యువత చెడు వ్యసనాలు అలవాటు పడకుండా గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ గ్రామ అభివృద్ధి నేర నియంత్రణకు తోడ్పడాలని జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ అన్నారు. గురువారం రాత్రి అమల మండలం కొత్తపల్లి గ్రామంలో మిషన్ పరివర్తన విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ పై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విలేజ్ పోలీసింగ్ వ్యవస్థ ద్వారా ప్రజలు మెరుగైన సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. ప్రజలకు మరియు పోలీసులకు మధ్య స్నత్సబంధాలు ఏర్పాటు ద్వారా నేర నియంత్రణ సాధ్యం అవుతుందని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాల్లో కి కొత్తగా వచ్చే అనుమానుమనితుల యొక్క సమాచారం ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలు విలేజ్ పోలీస్ అధికారికి అందించడం ద్వారా గ్రామాల్లో జరిగే నేరాలు నిరోధించడానికి ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలో ఏ యొక్క సమస్య ఉన్న విపిఓకి తెలియజేస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలు సత్వరమే



తీర్చడానికి కృషి చేయడం జరుగుతుందనీ అన్నారు. గ్రామాల్లో సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా గాని మీసేజ్ ల ద్వారా గాని మీ యొక్క సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితులలో ఎవరికి సమాచారం అందించకూడదని అన్నారు. ఎవరైనా గ్రామంలో గంజాయి ఇతర మాదకద్రవ్యాలు క్రయ విక్రయాలు చేస్తే వెంటనే సమాచారం అందించాలని మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని అన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా, రోడ్డు నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని తెలిపారు. వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని, గ్రామంలో ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు ప్రమాదాలకు గల కారణాలు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ప్రమాదాల జరిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, హాలియా సిఐ జనార్ధన్ గౌడ్, ఎస్ఐ సతీష్ రెడ్డి, గ్రామస్తులు కోట నాగిరెడ్డి, ఉడుతూరి కోటిరెడ్డి, భాస్కర్ రెడ్డి, సజ్జల రఘుపతి రెడ్డి, గోవిందరెడ్డి, విజయ్, బూడిద యేసు, గోవర్ధన్, కొండల్, ముత్యాలు, పల్లె శ్రీనివాస్ రెడ్డి, చింత రెడ్డి ప్రభాకర్ రెడ్డి, పంగా పాపయ్య, గోవిందు, బచ్చు ఇంద్రారెడ్డి, గౌతమి, మాసమ్మ, తరి మంగమ్మ, వజ్రమ్మ, గోవిందమ్మ, వీపీఓ సరిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

*మద్దిరాల/ మే 15: ప్రభాతవార్త:*



ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి వారం రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ పవర్ అన్నారు గురువారం మండలం కేంద్రం లోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ధాన్యం నాణ్యతను, రికార్డుల నుపరిశీలించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకి లారీలను పంపిస్తామని త్వరగా కాంటా వేసి ధాన్యం మిల్లులకి తరలించాలని ఐకేపీ ధాన్యం కొనుగోలు నిర్వహి నిర్వాహకులకు సూచించారు. ఇప్పటి వరకు 5700 క్వింటాల ధాన్యం తరలించామని తెలిపారు మండలం లోనిచిన్న నేమిల గ్రామం లో ఉపాధి హామీ పనులతో త్రవ్వుతున్న చేప పిల్లల పెంపకం చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎన్ని చేప పిల్లల పెంపకం చెరువులు తయారు చేశారు అని అధికారులను అడగగా 2 చెరువులు పూర్తి చేయటం జరిగిందని మరో 2 త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. మీ పిల్లలు ఏమి చదువుతున్నారు అని అడిగి మీ పిల్లలను బాగా చదివించి మంచి స్థాయి కి చేరుకోవాలని ఆకాక్షి ంచారు. ఉపాధి హామీ పనులు చేయు ప్రదేశంలో త్రాగు నీరు, టెంట్ లాంటి మౌలిక వసతులు ఏర్పాటు చేసారా అని అడిగి తెలుసుకున్నారు.ఉపాధి హామీ పనులు చేస్తే రోజుకి ఎన్ని రూపాయలు వస్తున్నాయి అని అడగగా 220 రూపాయలు వస్తున్నాయని కూలీలు తెలిపారు. రోజుకి 307 రూపాయలు ఇస్తారు కాబట్టి ఎండ రాకముందే ఉదయం త్వరగా వచ్చి ఎక్కువ సేపు పనిచేసి 307 రూపాయలు వచ్చేలా చూసుకోవాలని అనంతరంచిన్న నేమిల నర్సరీని సందర్శించి బెడ్ లో ఉన్న ఖాళీలను అందులో నూతన విత్తనం ను వేసి వర్ష కాలం నాటికి మొక్కలను సిద్ధం చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అమీన్ సింగ్, యంపిడిఓ సత్యనారాయణ రెడ్డి,ఎపిఓ జి.వెంకన్న, చారి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటా

*మే15 ప్రభాతవార్త తిప్పర్తి*



నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారు... తిప్పర్తి మండలం సర్వారం గ్రామానికి చెందిన.. బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త.. తగుళ్ల వెంకన్న తీవ్ర అస్వస్థకు గురై.. స్థానిక సంరక్ష హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా... పరామర్శించారు.. వైద్యులకు మెరుగైన చికిత్స అందించవలసిందిగా ఈ సందర్భంగా కోరారు... నల్గొండ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్.. తిప్పర్తి మండల నాయకులు కందుల లక్ష్మయ్య తగుళ్ల శ్రీను తదితరులు వెంట ఉన్నారు.

# చల్మారెడ్డిగూడెం రామాలయ విగ్రహ ప్రతిష్టకు



## ఈనెల 16 నుంచి 18 వరకు ప్రతిష్ట మహోత్సవాలు

*హాలియా, ప్రభాతవార్త, మే 15:*

అనుముల మండలం చల్మారెడ్డి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ, లక్ష్మణ, శ్రీ గణపతి, శ్రీ శివ స్వామి దేవత యంత్ర విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలు ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించడానికి పాలకమండలి ముమ్మరంగా ఏర్పాటు చేశారు. ఈనెల 16వ తేదీన గ్రామ ప్రదక్షణ, తోరబందనం, గణపతి పూజ, పుణ్యావాచనం, సాయంత్రం హోమగుండ సంస్కరణ, అంకురార్పణ, 17వ తేదీన యంత్రాలకు విగ్రహాలకు అష్టోత్తర కలశాలచే పంచామృత నానా విధ సుగంధ ద్రవయోదక సర్వనది తీర్థ స్నానం, 18వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు స్వామివార్ల యంత్ర విగ్రహ ప్రతిష్ట నిర్వహించనున్నారు. ప్రతిరోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. కాటేపల్లి రామలింగేశ్వర శర్మ, రమేష్ శర్మ ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి ప్రోత్సాహంతో భక్తులు స్వచ్ఛందంగా భారీగా స్వామివారి మాలలు ధరించి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొంటున్నారు. దేవాలయానికి మేరెడ్డి భద్రారెడ్డి లలిత దంపతులు వారి కుమారులైన మేరెడ్డి కోదండరామిరెడ్డి శ్రీదేవి, రథోత్తమ రెడ్డి సంయుక్త, దేవేందర్ రెడ్డి సబిత, కటుకూరి రమాదేవి ప్రభాకర్ రెడ్డిల దాతృత్వంతో ఎకరం 37 గుంటల భూమిని విరాళంగా అందజేశారు. ఇట్టి విగ్రహా ప్రతిష్టా కార్యక్రమానికి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డిలు హాజరుకానున్నట్లు నిర్వాహకులు రావుల చిన్న బిక్షం యాదవ్, రావుల శ్రీనివాస్ యాదవులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

